www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం 28 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 297 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జర్మన్ పారిశ్రామిక వేత్త స్టీఫెన్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
తాటి, ఈత చెట్ల నుండి వచ్చే కల్లుతో వైన్ & ఆరక్ తదితర అనుబంధ పదార్థాలు తయారు చేసే పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలను కలిసారు. గతంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్ జానయ్య కాంబోడియా స్టడీ టూర్ వెళ్ళినపుడు అక్కడ ఈ పరిశ్రమ ఎంతో ఆర్థికంగా ఉపాధి 2 లో..

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

**డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు.**



### జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
### 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
### 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
### కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి27( వెలుతురు):**
దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ 2 లో..

## ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియ ను వెంటనే ఉపసంహరించాలి

- సీఎం రేవంత్ కు లేఖ రాసిన కిషన్ రెడ్డి

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**



ఆర్థిక వనరుల సమీకరణ పేరిట తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ (TGIIC) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయదలచిన రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కంచ గచ్చిబౌలి గ్రామంలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి వేలం ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గురు వారం నాడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు, రాష్ట్రంలో ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ఆరోపించారు , ప్రభుత్వాన్ని నడపడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులు ప్రజల మీద భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు,

# ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

- కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్ప రూ.2 లక్షల 20 వేల కోట్లు
- వెల్లడించిన కాగ్ నివేదిక ...
- అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి27( వెలుతురు):**
తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి



విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 2 లో..

## ఓలా,ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

- చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
- త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి



2 లో..

# రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఆగం

- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్
- తమిళ నాడు రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదల చూసి డీఎంకే కుట్రలు: ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**
కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తే రాష్ట్రంలో సమస్యలు ఏవి లేనట్టు నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ పెట్టారు.బీజేపీ దక్షణాది రాష్ట్రాలకు ఏదో అన్యాయం చేస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్, టీఆర్ఎస్ రెండూ కలిసే ఉన్నాయి. అందుకే తమిళనాడులో స్టాలిన్ మీటింగ్ పెడితే కలిసి వెళ్లారనీ బీజేపీ ఎమ్మెల్యే పాయల్శంకర్వ్యాఖ్యానించారు ,స్టాలిన్ కు దురపెడితే వెళ్లి ఇద్దరు వీపు గోకి వచ్చారు.ప్రజల్లో స్టాలిన్ పై వ్యతిరేకత ఉందని, వచ్చే సంవత్సరం ఎన్నికలు ఉన్నాయని ఏదో చర్చ పెట్టారు. ప్రధాని, హోమ్ మంత్రి, కేంద్ర మంత్రులు నియోజకవర్గాల పునర్విభజనపై ఎటువంటి చర్చ చేయలేదనీ ఆయన స్పష్టం చేశారు ,స్టాలిన్ పై ఉన్న వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి చర్చలు పెట్టారు.మోడీ 2 లో..

# వందశాతం రుణమాఫీ నిరూపిస్తారా?

- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది
- బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్



**హైదరాబాద్,మార్చి27( వెలుతురు:**
కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా 2 లో..

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

- తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

**న్యూఢిల్లీ,మార్చి27( వెలుతురు):**
బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2 లో..



## హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు

- కాశీనాయన ఆలయాన్ని కూల్చేస్తే చర్యలేవి
- ఎక్స్ వేదికగా జగన్ తీవ్ర స్పందన

**అమరావతి,మార్చి27( వెలుతురు):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆలయాల కూల్చివేతలు, హిందూధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ఎక్స్ 2 లో..

# 2027 నాటికి పోలవరం పూర్తి

- నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం
- ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు
- కూటమి అధికారంలోకి వచ్చార 829 కోట్లు జమ
- పోలవరం నిర్వసితులతో సిఎం చంద్రబాబు
- పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక

**ఏలూరు,మార్చి27 ( వెలుతురు):**
ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి 2 లో..




# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

### ప్రభుత్వ భూములను తనఖా పెట్టి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు
### అసెంబ్లీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**
బడ్జెట్ అంటే ప్రజా సమస్యలు పరిష్కరించే ఒక ఆర్థిక హామీ.ఐకానీ పాలకులే భయపడే బడ్జెట్ ఈ బడ్జెట్. రాష్ట్రం అప్పుల్లోకి కూరుకుపోయింది. ముఖ్య మంత్రి సైతం బడ్జెట్ ను చూసి బయపడుతున్నారనీ బీజే ఎల్ పి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు,ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు అప్పులు చేయాల్సివస్తుంది. కొత్త అప్పులు పుట్టడం లేదు అని స్వయంగా ముఖ్యమంత్రే చెప్తున్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలకు మంగళం పాడేలా ఉందని ప్రజల్లో చర్చ నడుస్తోంది. ఒకవైపు చూసుకుంటే చూసుకుంటే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించలేదు. మహిళలకు ఇస్తామన్న 2500 రూ. ల ఊసే లేదు. రైతు భరోసాలో రెండు హామీల జోలికి వెళ్లలేదు,కౌలు రైతులకు - రైతు కూలీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం బాధాకరం. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటివరకు ఇవ్వలేదు.యువ వికాసం, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, లకు నిధులు ఇప్పటివరకు సమకూర్చుకోలేదు. చేయూత నిరుద్యోగ భృతి లాంటి అంశాలకు బడ్జెట్ లో ఎక్కడ నిధులు కేటాయించలేదు. అభయహస్తం కు ఈ ప్రభుత్వం వరుసగా రెండు బడ్జెట్లలో ఎగనామం పెట్టారనీ విమర్శలు చేశారు,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ముఖ్యమంత్రి చెప్పినట్టు ఉప్పర్ శేర్వాని - అందర్ పరేషాని. మరి హామీలు ఇచ్చినపుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలుగా హామీలిచ్చి, ఇప్పుడు అధికారం లోకి వచ్చాక దాటవేయడం సబబు కాదు. రాష్ట్ర పరిపాలన మరియు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేత కాక పోతే ప్రభుత్వాన్ని రద్దు చేసి ప్రజల ముందుకు రావాలన్నారు ,రాష్ట్రానికి ప్రతీ నెల 18500 కోట్ల మేర ఆదాయం వస్తుందని, అందులో ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు 6500 కోట్లు, గత ప్రభుత్వ అప్పులకు 6500 కోట్లు, కాగా మిగిలేవి 5500 కోట్లు అని ఇది FRBM పరిధిలోని అంశాలుగా పేర్కొన్నారు. అప్పుల అప్పారావు లా ముఖ్యమంత్రి గారు కూడా రోటేశన్ పద్ధతిలో స్కీమ్ లకు, అభివృద్ధి కార్యక్రమాలకి నిధులు కేటాయించడం విడ్డూరం. ఇలా రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోవడానికి మొదటి ముద్దాయి గత ప్రభుత్వం టిఆర్ ఎస్ కారణం. గత పదేళ్ళలో అరాచకాలు, ఆర్థిక విధ్వంసం చేసి రాష్ట్రాన్ని 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జర్మన్ పారిశ్రామిక వేత్త స్టీఫెన్

కల్పిస్తుందడంతో తెలంగాణలో కూడా పరిశ్రమ ఏర్పాటుకు స్టీఫెన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తి మేరకు తెలంగాణలో కల్లు ఆధారిత పరిశ్రమల్లో భాగంగా తాటి ఈత చెట్ల నుండి వైన్ %c% ఆరక్ తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. గురువారం రోజున అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్?లతో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన స్టీఫెన్ ఈ పరిశ్రమ తెలంగాణలో ఏర్పాటు చేయడం వల్ల గీత కార్మికులు వృత్తి చేపట్టే వేదమైన ఆర్థికాభివృద్ధిని పొందడమే కాకుండా, వాల్యూ అడిషన్, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన వివరించారు. తెలంగాణ కల్లు యూరప్ కి ఎగుమతి స్థానికంగా కల్లు దుకాణాల ఏర్పాటు, గీత కార్మికులకు కనీసం ఆదాయం పెంపుదల ఇతర రాష్ట్రాలు & ఇతర దేశాలకు మార్కెటింగ్ విస్తరణతో పాటు రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ విభాగం ఏర్పాటు చేయడం, తాటి ఈత మొక్కలు త్వరగా పెరిగి అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల తయారుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి స్టీఫెన్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జర్మన్ ప్రతినిధి స్టీఫెన్, పారిశ్రామిక వేత్త రోహిత్ పాల్గొన్నారు.

## ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023–24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఙ పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023–24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కార్ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023–24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023–24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కార్ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023–24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023–24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వ నిధుల పెంపుదలగా చెప్పింది. 2022–24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

## ఓలా,ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

న్యూఢిల్లీ,మార్చి27( వెలుతురు):
ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్/ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఆన్లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ+-లాట్ ఫామ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంట్-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ+-లాట్ ఫామ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా డ్రైవర్లకు చేరుతుందని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడర్లు+ని ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ప్లాట్ ఫామ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీలకు పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు మాత్రం మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలని ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే ఢిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా ఢిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ప్లాట్ ఫామ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఆగం

నాయకత్వంపై నమ్మకం ఉండి కాబట్టే మూడవసారి అధికారం ఇచ్చారని చెప్పారు జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది.బీజేపీ కి అన్ని రాష్ట్రాలు సమానమే. ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదని పాయల్ శంకర్ అన్నారు ,దేశంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా చట్టాలు చేస్తుందని తెలిపారు, కాంగ్రెస్, తెరాస ప్రజల దృష్టి మరలించడానికి అసెంబ్లీలో నియోజకవర్గాల పునర్విభజనపై బిల్లు పెట్టారని ఆయన విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ విషపూరిత ప్రచారం చేసే పని పెట్టుకుంది.ప్రతి సమస్యపై కాంగ్రెస్ పార్టీ చర్చ పెట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు,అలాగే బీజేపీ మరో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనపై బిల్లు పెట్టే మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు , తమిళనాడులో స్టాలిన్ పై వ్యతిరేకత మొదలైంది. అందుకే బీజేపీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు , తమిళనాడులో బీజేపీ ఎదుగుదల తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు,అసెంబ్లీలో నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ లేకుండా ముగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ తెలిపారు,

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అందిస్తున్న స్ఫూర్తి భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబుర్‌హ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదిక ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయనేదానికే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు- చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

**(మొదటి పేజీ తరువాయి..)**
కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ–ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ–ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ–ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిందే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

అప్పుల కుప్పగా మార్చారు. అదే బాటలో నడుస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండో ముద్దాయి అవుతుందనీ మహేశ్వర్ రెడ్డి అన్నారు ,కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నపుడు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది అప్పుడు రాష్ట్రానికి ఎంత మేర నిధులు కేటాయించారు. దానికి మేం చర్చకు సిద్ధం మీరు సిద్ధామా...? ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 1,63,000/– ల కోట్ల అప్పు చేసింది. తెలంగాణ రైజింగ్ రైజింగ్ అని అనుకుంటే అప్పుల్లో రైజింగ్ చేసారనీ అన్నారు ,మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల తెలంగాణ గా మారింది. అది గత ప్రభుత్వం చేసిన తప్పిదమా,లేక కళేశ్వరమా, మిషన్ భగీరథ కానీ, ఇలా అనేక పథకాలు ప్రాజెక్టు ల పేరుతో లక్షల కోట్ల అప్పుచేసి అప్పుల కుప్పగా మార్చారు. ఈ ప్రభుత్వం 120 సార్లు ఓవర్ డ్రాఫ్ట్ కి వెళ్లినట్టు తెలుస్తుంది.గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం, కాళేశ్వరం, మిషన్ భగీరథ ఇలా అనేక అంశాలపై ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం పట్ల ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని ముందుకు సాగుతున్నట్లు గా అనిపిస్తుంది.మోడీ గ్యారెంటీ అంటే గ్యారంటీగా పూర్తయ్యే గ్యారెంటీ కాబట్టే కేంద్రంలో మూడోసారి ప్రజలు అధికారం ఇచ్చారు. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంలా అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇవ్వము. పెండింగ్ బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల నుండి ఎన్ని పెండింగ్ బకాయిలు చెల్లించారు. ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయి చెప్పాలి. చిన్నకాంట్రాక్టర్లకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ఆరోగ్య శ్రీ కు, ఫీ రీయింబర్స్ మెంట్ లకు ఎన్ని పెండింగ్ బిల్లులు చెల్లించారు, ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయి. అలాగే బడా కాంట్రాక్టర్లకు ఎంత మేర బకాయిలు చెల్లించారు ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలనీ బీ జే ఎల్ పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు,

### ప్రభుత్వ భూములను తనఖా పెట్టి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు

ప్రభుత్వ భూములు తనఖా పెట్టి 10వేల కోట్లు తీసుకుని రైతు భరోసాకు వెచ్చించకపోవడం బాధాకరమనీ బీజే ఎల్ పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు, కాంట్రాక్టర్లకు, పంచాయతీ సర్పంచ్ లకు ఎన్ని బిల్లులు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలి బీఆర్ఎస్ తరహాలోనే బేషజాలకుపోయి బడ్జెట్ అంచనాలను పెంచి ప్రవేశ పెట్టారు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మిత్ర పక్షాలు పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లు పొందిన తామే ప్రధాన ప్రతిపక్షం భూములు అమ్మకాలు, ఎల్ఆర్ఎస్, మద్యం అమ్మకాలపైన వచ్చే ఆదాయంపైన ప్రభుత్వం ఆధార పడింది రాష్ట్రం లిక్కర్ మీదనే నడుస్తోంది తెలంగాణను బీఆర్ఎస్, కాంగ్రెస్ లిక్కర్ రాష్ట్రంగా మార్చాయిఅప్పులు తగ్గించకపోతే శ్రీలంకలా తెలంగాణ మారుతుంది తెలంగాణ తెచ్చింది సకల జనులు.. ఇచ్చింది పార్లమెంటు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది మాత్రం బీఆర్ఎస్ అని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు,ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే అధికారంలో ఉండే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదు డీలిమిటేషన్ పై నిర్ణయం తీసుకున్నప్పుడు చర్చిద్దాం ఇప్పటి వరకు కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు బీహార్ , మధ్యప్రదేశ్ ,ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలకు లక్షలాది కోట్లు నిధులు ఇచ్చింది.. కాంగ్రెస్ రాజీవ్ గాంధీ కాదా అంటూ ప్రశ్నించారు,కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల కు వాటా పది శాతం పెంచింది మోడీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు,

## హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు

వేదికగా స్పందించిన ఆయన.. దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అని జగన్ ప్రశ్నించారు. ఇక, అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేతతో పాటు- వాటి తొలగింపుపై 2023 ఆగస్టు 7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది అని మాజీ సీఎం జగన్ తెలిపారు. కానీ, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా?.. ఈ అంశంపై అప్పటి కేంద్ర మంత్రికి నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్ర పరిధిలో ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని కోరాను.. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్య కూడా తీసుకోలేదు.. ఆలయాల పట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణ పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది అని జగన్ తెలిపారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. అయితే, డిప్యూటీ- సీఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన దాడి చేశారని మండిపడ్డారు. ఇక, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీ–టీ–డీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశీనాయన క్షేత్రంలో గుడి కూల్చివేశారని జగన్ తెలిపారు.

# 2027 నాటికి పోలవరం పూర్తి

తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు- జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాందని తెలిపారు.. 400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని.. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభన చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీలను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటు-చేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు–, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

## మంత్రి కొండా సురేఖ ను కలిసిన కుమ్మరి సంఘం నాయకులు

- ఉగాది పచ్చడి కోసం కొత్త మట్టి కుండల ను అందించిన నేతలు
- వరంగల్ లో మట్టి కుండల తయారీ కేంద్రం ను ఏర్పాటు చేస్తాం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**

తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి ఉగాది పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడి తయారీచేసే మట్టి పాత్రలను మంత్రికి అందజేశారు.అనంతరం మట్టి పాత్రల తయారీ విధానం వాటి వినియోగం వలన మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలనువివరించారు. మట్టి పాత్రలను చూసి మంత్రి సురేఖ హర్షం వ్యక్తంచేశారు. వరంగల్ జిల్లాలో త్వరలో ప్రభుత్వంతో మట్టిపాత్రల తయారీ శిక్షణ ఇప్పిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి పాత్రల వినియోగం పెరిగే విధంగా అన్నిరకాల సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. మంత్రి సురేఖను కలిసిన వారిలో రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధానకార్యదర్శి పావని , రాష్ట్ర కార్యదర్శి దరిపల్లి శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాములు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కదురుపాక నర్సయ్య, పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు దరిపల్లి నర్సయ్య, వైరా నియోజకవర్గ అధ్యక్షులు దండు కృష్ణారావు, ఖమ్మం పట్టణ అధ్యక్షులు తొర్లికొండ నర్సింహారావు, దరిపల్లి అంజయ్య, జీల్కపల్లి చందన తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం తో భేటీ అయిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**

రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో ముగ్గురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తో వారు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు మరియు పలు సమస్యలు పై మాట్లాడిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చర్చించారు,అలాగే మరో ఇద్దరు మహిళా శాసనసభ్యులు పర్నికా రెడ్డి యశశ్విని రెడ్డి లు కూడా తమ నియోజక వర్గంలోని వివిధ సమస్యలపై చర్చించారు, వీరికి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ ను కలిసిన గిరిజన ఎమ్మెల్యే లు ఇతర ప్రజా ప్రతినిధులు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**

బంజారాలు, లంబాడాల మాతృభాష "గోర్‌బోలి" ని రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభలో తీర్మానం ఆమోదింపజేసినందుకు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన ఎమ్మెల్యేలు బాలూ నాయక్ , రాంచంద్రు నాయక్ , రాందాస్ నాయక్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ని శాసనసభ చాంబర్‌లో కలిసి అభినందనలు తెలిపారు. లంబాడా, బంజారాల చిరకాల ఆకాంక్ష అయిన "గోర్‌బోలి" భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## కుంజ రాము 21వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**

కుమ్రాం భీమ్ ఆదర్శాలను నమ్మి, ఆదివాసీ హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన నా భర్త , ఉద్యమ మిత్రుడు కామ్రేడ్ కుంజ రాము 21వ వర్ధంతి సభలో పాల్గొని, ఆయన త్యాగాలను స్మరించుకోవడం భావోద్వేగం కలిగించిందనీ మంత్రి సీతక్క అన్నారు, పేద ప్రజలకు అండగా రాము చూపిన మార్గంలోనే, ప్రజల హక్కుల కోసం, ఆదివాసీ, పేద, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడతానని సీతక్క పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనే నా కర్తవ్యం. రాము జ్ఞాపకానికి శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు,

# ప్లాస్టిక్ వాడొద్దు... పర్యావరణాన్ని నష్టపరచొద్దు

- సీఎం చేత "ప్లాస్టిక్ వినియోగం - ప్రమాద ఘంటికలు" పుస్తక ఆవిష్కరణ
- పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్ : మంత్రి సురేఖ
- మండలి చైర్మన్, స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎంలకు స్టీల్ టిఫిన్ బాక్సు అందజేత





**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**

తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని... పర్యావరణాన్ని నష్టపరచొద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం శాసనమండలి చైర్మన్. గుత్తా సుఖేందర్. రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్. కుమార్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్లాస్టిక్ వినియోగం ప్రమాద ఘంటికలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంత్రి కొండా సురేఖ పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులకు జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ టిఫిన్ బాక్సు, బట్ట సంచులను మంత్రి కొండా సురేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి ఉన్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 5,00,000,00,00,000 (5 లక్షల కోట్లు) కంటే ఎక్కువ ప్లాస్టిక్ సంచులు వాడి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిమిషం 10,00,000 (10 లక్షలు) వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తయిన మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 630 కోట్ల టన్నులు అని వివరించారు. వీటిలో 79% ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాలు, నీటి వనరులలో పారేస్తున్నారన్నారు. మిగిలిన 12% ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై వదిలేస్తున్నారని చెప్పారు. 9% మాత్రమే రీసైకిల్ చేయబడుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు... మన కాల్వలు, సరస్సులు, నదీ ప్రవాహాలను అడ్డుకుంటున్నాయన్నారు. మొక్కలు, వృక్షాలు, జంతు జలాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల కాన్సర్ కారక విషపూరిత వాయులు వెలువడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రో ప్లాస్టిక్ లు జంతువులు, మానవ శరీరాల్లోకి చొరబడతాయని, అందుచేత, ఎస్‌యూపీ వద్దు... సే నో టూ ఎస్‌యూపీ నినాదంతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఎస్‌యూపీ వినియోగం పూర్తిగా నివారించి బయో డిగ్రేడబుల్ వస్తువులను



వాడాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు... నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు లాంటివి నివారించి జూట్, బట్ట సంచులను వాడాలని సూచించారు. జూట్ బ్యాగ్, బట్ట సంచులు..., అలాగే ప్లాస్టిక్ బ్లాటిల్స్ వినియోగాన్ని నివారించి దానికి బదులుగా గ్లాస్ బాటిల్స్, స్టీల్ బాటిల్స్ ఉపయోగించాలని.... వీరందరి సురేఖ కాపర్ బాటిల్ నేతలందరికీ అందజేశారు. ప్లాస్టిక్ బాక్సులలో ఆహారాన్ని వినియోగించొద్దని తెలియజేస్తూ స్టీల్ టిఫిన్ బాక్సును అందజేశారు.

# నియోజక వర్గాల పునర్విభజన ప్రయత్నం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన

## రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన తీర్మానానికి ఆమోదం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నప్రయత్నాలు,అనుసరించబోయే విధి విధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు జరపకుండా చేస్తున్న కసరత్తు పట్ల తెలంగాణ శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించడంతో పాటు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రస్తుత సరిహద్దులను మార్పు చేయాలని కోరుతూ సభా నాయకుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది.నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన కసరత్తు పారదర్శకంగా ఉండాలని, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని తీర్మానంలో కోరారు. పునర్విభజనకు ప్రాతిపదిక విషయంలో రాష్ట్రాలతో సంప్రదింపులు జరపకపోవడం, ప్రస్తుత కసరత్తు వల్ల పునర్విభజనలో దక్షిణాదిరాష్ట్రాలనష్టంవాటిల్లుతుంది. కేంద్ర ప్రభుత్వానికి తమ అభిమతాన్ని తెలియజేయాలన్న ఉద్దేశంతో శాసనసభ తీర్మానం ప్రతిపాదించినట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభ ముందు వివరించారు.తీర్మానాన్ని ముఖ్యమంత్రి సభలో ప్రవేశపెడుతూ.. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధివిధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో



పారదర్శకమైన సంప్రదింపులు లేకుండా జరుగుతున్న కసరత్తుపై ఈ సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత పునర్విభజన కసరత్తును పారదర్శకంగా చేపట్టాలని సభ కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు పునర్విభజన శాపంగా మారకూడదు.జాతీయ జనాభా స్థిరీకరణ ఉద్దేశ్యంతో చేపట్టిన 42, 84 మరియు 87వ రాజ్యాంగ సవరణల లక్ష్యాలు ఇంకా నెరవేరలేదనే చెప్పుకోవాలి. జనాభా నియంత్రణ అమలు చేయటం ద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదు. అందుకే, నియోజకవర్గాల పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు.పార్లమెంట్? సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించాలి. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ఇప్పుడున్న నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు చేర్పులు చేయాలి. తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. అంతే కాకుండా, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, తాజా జనాభా లెక్కల ప్రకారం మరియు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో నిర్దేశించిన మేరకు ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలను 153 వరకు తక్షణమే పెంచాలని ఈ సభ తీర్మానిస్తుంది. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ప్రవేశ పెట్టాలని ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది అని ప్రతిపాదించారు.ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ రాష్ట్రాల సమావేశం ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. పునర్విభజన కోసం గతంలో అనుసరించిన విధానాలను సభలో వివరించారు.జనాభా ప్రాతిపదికన పుర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉన్న ప్రాతినిధ్యం 24 శాతం మేరకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలను 153 కు పెంచాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఆ చట్టంలో పేర్కొన్న విధంగా పునర్విభజన చేపట్టకపోవడాన్ని సభ ముందు వివరించారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన చేసిన తీరు, సిక్కింలో జరిగిన ప్రక్రియను తెలిపారు. ప్రస్తుతం ప్రతిపాదిత పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం మంచిది కాదని, క్షేమకరం కాదని, అందుకే రాజకీయాలకు అతీతంగా ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్టు వివరించారు.

# ఢిల్లీలో బిసి ల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

- ప్రతి బీసీ బిడ్డ ఢిల్లీ గడ్డపై ఏప్రిల్ 2 న గర్జన చెయ్యాలి
- తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యకులు మేకపోతుల నరేందర్ గౌడ్..




**వెలుతురు హైదరాబాద్, మార్చి 27:**

ఏప్రిల్ 02 తేదీ 2025 జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలి. మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా (జనగణన) లెక్కల్లో సమగ్ర కులగణనతో నిర్వహిచాలి. తెలంగాణ రాష్ట్రం లో విద్య ఉద్యోగ, స్థానిక రంగాలలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో 42%రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించాలి. బీసీల 42%రిజర్వేషన్లు బిల్లును 9వ షెడ్యూలు లో చేర్చాలి. అనే అంశంపై బావిభారత ప్రధాని రాహుల్ గాంధీ గారి అధ్వర్యంలో బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలలో, రాజకీయ, రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని జరిగే ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పాల్గొనాలని పిలుపు నిస్తున్నాం, కొందరు బీసీ నాయకులు మా ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమం జరుగుతున్నదని తప్పుడు ప్రచారం జరుగుతోంది దాన్ని ఎవ్వరు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. బీసీ సంఘాలు, బీసీ నాయకులు అందరు జంతర్ మంతర్ 2 వ తేదీన పాల్గొని విజయవంతం చేయగలరు. ఉద్యమ నమస్కారములతో మేకపోతుల నరేందర్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, ఓరుగంటి వెంకటశం గౌడ్ జాతీయ ఓబీసీ జాక్ చైర్మన్, సరికొండ రామ కృష్ణం రాజు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, దేశగౌని సాంబశివ గౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ ఉద్యమ వేదిక, అల్లం పల్లి రామకోటి ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, శివకుమార్ అధికార ప్రతినిధి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, బిమాగౌని సౌజన్య బీసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, బెక్కం వెంకట్ ఎంబిసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఆనంతుల రామ్మూర్తి గౌడ్ యువజన విద్యార్థి సంఘాల అధ్యక్షులు, ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, గిరగాని భిక్షపతి గౌడ్ పేదల రిజర్వేషన్ల పోరాట సమితి అధ్యక్షులు, కాడబోయిన మల్లేష్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, కొండ పల్లి రజిత పటేల్ బీసీ మహిళ సంఘం, పులియగారి సరితా ముదిరాజ్, పెంట అజయ్ పటేల్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,పర్వతగిరి విజయ్ కుమార్ బహుజన బీసీ సంఘం అధ్యక్షులు,శివ కుమార్ తెలంగాణ ఉద్యమ కారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రిటైర్డ్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- ఆయా రాష్ట్రాల్లో ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది
- ఇండియన్ జర్నలిస్టు యూనియన్

**వెలుతురు ఢిల్లీ మార్చి 27:**

దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రిటైర్డ్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ విధానాన్ని అమలు చేసే దిశగా ఆయా రాష్ట్రాల్లో ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కార్యవర్గ సమావేశం అభిప్రాయపడింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉండగా తాజాగా ఛత్తీస్ ఘడ్ లో పదివేల రూపాయలు ఉన్న పెన్షన్ ను 20 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఐజేయు అధ్యక్షులు వినోద్ కుమార్ కోహ్లీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశం లో అయితే ఫౌండర్ ప్రెసిడెంట్ సురేష్ అకౌరి, ప్రధాన కార్యదర్శి సభ నాయకన్ లతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన జాతీయ కార్యవర్గం పాల్గొంది. ఈ సందర్భంగా పెన్షన్ విధానం విషయంలో ఆయా రాష్ట్రాల్లో సంఘాలు అక్కడి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సాధించే దిశగా ప్రయత్నించాలని తీర్మానించారు. దీంతోపాటు చండీగర్ లాంటి రాష్ట్రాల్లో వెబ్ మీడియాను అధికారికంగా గుర్తించి గుర్తింపు కార్డులు అక్కడ ప్రభుత్వం జారీ చేసిందని, కొన్ని నియమ నిబంధనల ఆధారంగా న్యూ మీడియాను కూడా ప్రభుత్వం గుర్తిస్తున్న



నేపథ్యంలో ఈ విషయమై జాతీయస్థాయిలో అభిప్రాయ సేకరణ జరిపి ఏ విధంగా ముందుకెళ్లాలని దిశగా కార్యవర్గం సమావేశం తీర్మానించింది. ప్రస్తుత రైల్వే శాఖ మంత్రి కి రైల్వే పాసుల పునరుద్ధరణ విషయమై ఇప్పటికే ఐజేయు లేఖ రాసిందని, దానికి ప్రత్యుత్తరంగా వారు సీనియర్ సిటిజన్స్ తో పాటు అందరి సబ్సిడీలను ఎత్తివేసినట్టు తెలిపారని, రైల్వే రైల్వే శాఖ నష్టాల్లో నేపథ్యంలో ఇప్పుడు సబ్సిడీ సాధ్యం కాదని వెల్లడించిన నేపథ్యంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణ దిశగా ముందుకు సాగాలని తీర్మానించారు. వీటితోపాటు అనేక విషయాలు చర్చించిన ఈ సమావేశం ఢిల్లీలోని బెంగాల్ భవన్లో సోమవారం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఆవ్వారి భాస్కర్, రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి.ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# ఆహారధాన్యాల దిగుమతులు

- దేశీయంగా రైతుకు సవాల్

**న్యూఢిల్లీ,మార్చి27( వెలుతురు):**



దేశంలో ఆహర ధాన్యాల దిగుమతులపై దృష్టి సారించాలి. అంతేగాకుండా సమీక్షించుకోవాలి. మనదేశంలో అన్నిరకాల ధాన్యం పండుతున్న దిగుమతులు చేసుకోవడం, ఇక్కడి రైతులకు భరోసా లేకుండా చేయడం సరికాదు. అలాగే ప్రజలకు కూడా సరసమైన ధరలకు ఆహారా ధాన్యలు దక్కడం లేదని గుర్తించాలి. రైతులను ప్రోత్సహించడం ద్వారా అన్నిరకాల పంటలు పండించే అవకాశం ఉన్న భూములను ఉపయోగించుకోవాలి. రైతులను ప్రోత్సహిస్తే అన్నిరకాలు పంటలు పండిస్తారు.అందుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయి.గతంలో రికార్డు స్థాయిలో 97 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తి అయిన నేపథ్యంలో, కేవలం 8 లక్షల టన్నుల గోధుమలను ఉక్రెయిన్, రష్యా నుంచి జీరో డ్యూటీతో దిగుమతి చేయడం ఆర్థికంగా అర్థరహితం. రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లిపాయలను వీధుల్లో పారేసిన ఘటనలు ఇంకా మనం మర్చిపోలేదు. ఇదిలా ఉండగా, గతంలో పండుగల సమయంలో ప్రభుత్వం 3 లక్షల టన్నుల చక్కెరను 25 శాతం డ్యూటీని తగ్గించి మరీ దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. పప్పు ధాన్యాలు దేశంలో విరగపండిన సమయంలో అది జరిగిందని నివేదిక వివరించింది. దీనితో ధరలు పడిపోయి, రైతులు అత్యంత చౌకగా తమ ఫలసాయాన్ని అమ్ముకోవలసి వచ్చింది.ఒక్క శనగ పప్పు మినహా మిగిలిన పప్పు ధాన్యాలు అన్నింటిపై రైతులకు లాభంలో మార్జిన్ 30 శాతం పడిపోయింది. ఇదే తరహా ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో ఈసారి పండిన పెసర, కందిపప్పుకు కొనుగోలుదారులు లభ్యం కావడం లేదు. హోల్ సేల్ ధరలు పెరగకపోవడంతో పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారత దేశం ఇప్పటికే లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మొజాంబిక్ నుంచి దిగుమతి చేసుకునేందుకు ఒప్పందంపై సంతకాలు చేసింది. రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నుంచి పప్పు ధాన్యాలు, నూనె గింజలను దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుపుతోంది. అమెరికా వ్యవసాయ శాఖ భారత్ సోయాబీన్ దిగుమతులను పెంచుకోవాలని సూచించ డంతో, వంట నూనెల దిగుమతులపై పెంచిన సుంకాన్ని గణనీయంగా తగ్గించడమంటే, వ్యవసాయ ఔట్‌సోర్సింగ్ అనేది మినహాయింపుగా కాక విధానమైపోయింది. ఇది మన ఆహార స్వయం పోషకత్వానికే కాదు కోట్లాది సన్నకారు రైతుల జీవనోపాధికి ముప్పుగా పరణమించింది. ఇలాంటి విధానాలను సమీక్షించుకోవాల్సిన సమయంఉంది. అప్పుడేరైతులకు మేలు జరుగుతుంది. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం అంటే నిరుద్యోగాన్ని దిగుమతి చేసుకోవడమే అన్న వాదనలో వాస్తవం గ్రహిచాలి. చౌకైన దిగుమతులను అనుమతించడమంటే, వ్యవసాయం నుంచి రైతులను బలవంతంగా బయిటకు పంపడమే. పంటలు దిగుబడులు సమయంలో దిగుమతులు వెల్లవలా వచ్చిపడటాన్ని ఎలా సమర్థించుకుంటారు. అందువల్ల ధాన్యం ఉత్పత్తి, దిగుమతులు, ఎగుమతులు తదితర అంవాలపై స్పష్టమైన వ్యయసాయ విధానం రూపొందించుకుటే తప్పమనం సంక్షోభం నుంచి బయటకురాలేం.

# ముగిసిన రెండ్రోజుల కలెక్టర్ల సదస్సు

- క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కార బాధ్యత

**అమరావతి,మార్చి27( వెలుతురు):**




రెండ్రోజుల కెలక్టర్ల సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేసవి మంచినీటి ఎద్దడి సహా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. కలెక్టర్లు ప్రధానంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సిఎం చంద్రబాబు సూచించారు. విధానపర నిర్ణయాలను పక్కన పెట్టి సాధారణ సమస్యల విషయంలో తోణ చర్యలకు ఉపక్రమించాలని వారికి దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో ఆదాయం పెంచే విషయాలపైనా వారికి లక్ష్యాలను ఇధించారు. ఖజానాను నింపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లపైన పెడుతోంది. కలెక్టర్ల సదస్సు రెండోరోజైన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ అంశంపైనే ప్రధానంగా దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాల్లో ఆదాయ సముపార్జనకు ఉన్న అవకాశాలను, తీసుకునే చర్యలను వివరించారు. మొండి బకాయిల వసూళ్లలో అవసరమైతే కలెక్టర్లు సంబంధిత శాఖలకు సహకరించాలని, ఈ విషయంలో కఠింసగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు తెలిపింది. గనులకు అనుమతులు, నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు జరుపుతుండడం, ఇసుక తవ్వకాల్లో డీసిల్టేషన్ విధానం వంటి వాటిని కూడా సక్రమంగా అమలు చేసి ఆదాయానికి గండి పడకుండా చూడాలని భావిస్తున్నారు. ఆదాయానికి ఏఐ జిల్లాల్లో ఆదాయం తగ్గకుండా చూసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు వినియోగించుకునే అంశం కూడా చర్చకు వచ్చింది. ఎక్కడ నుంచి ఎంత ఆదాయం రావాల్సి ఉంటుంది, ఎంత వస్తోందన్నది కూడా ఏఐ సహకారంతో గుర్తించవచ్చునని, అందుకే ఈ విధానంపైనా దృష్టి సారించాలని దిశానిర్దేశర చేసినట్లు- తెలిసింది. అదే విధంగా వృత్తి పన్నును పెంచాలన్న ప్రతి పాదనల నేపథ్యంలో జిల్లాలలో కూడా దీనిపై దృష్టి సారించాలని చెప్పినట్లు సమాచారం. ఆస్తి పన్ను వసూళ్లను కూడా సీరియస్ గా తీసుకోవాలని, అవసరమైతే చర్యలకు ఉపక్రమిం చాలని కూడా కలెక్టర్లకు సిఎం సూచించినట్లు తెలిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, వ్యక్తుల నుంచి జిఎస్టి బకాయిలు పెరుగుతున్నాయని, వాటిని పూర్తిగా వసూలు చేసేందుకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో పలు హోటళు రెస్టారెంట్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోకుండా నడుస్తున్నాయని, వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఏడాదిలోగా ఈ దిశలో చర్యలు తీసుకుంటామని పలువురు కలెక్టర్లు హామీ ఇచ్చారు. గనులకు సంబంధించి కూడా దృష్టి పెట్టాలని నిర్ణయించారు.

# గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి

- ప్రైవేట్ వైద్యుల తీరుతో ఆందోళన




**నిజామాబాద్,మార్చి27( వెలుతురు):**

ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపిలు ప్రజల ప్రాణాలదీమదకు తెస్తున్నారు.ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తున్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దశలో జిల్లాల్లో కూడా ఆస్పత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారులు గతంలో ఓమారు మెరుపుదాడులు చేశారు. పలువురు ఆర్‌ఎంపీలు దవాఖానలు ఏర్పాటు చేసి వైద్యం చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా క్లినిక్‌లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొందరు ఆర్‌ఎంపీలు ప్రభుత్వ అనుమతులు పొందకుండానే వైద్యశాలలు నిర్వహిస్తున్నారు. చిన్నపాటి అనారోగ్యానికి గురై వారి వద్దకు వెళ్తే రోగులను భయాందో ళనకు గురి చేస్తున్నారు. అవసరం లేకున్నా పలు టెస్టులు చేయిస్తున్నారు. మందులు అంటగడుతున్నారు. అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నావని అధికారులు పలుచోట్ల గుర్తించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైద్యశాలలు, ఆర్‌ఎంపీలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# దంచికొడుతున్న ఎండలు




**హైదరాబాద్,మార్చి27( వెలుతురు):**

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## (ఆధ్యాత్మికం)
## భగవంతుడిపై భారం వేయాలి !

**తిరుమల,మార్చి27( వెలుతురు):**



జీవితానుభవాలను ఉపయోగించి సాధకుడు ఆనందసాధన చేయవలసి ఉంటుంది. ఆధ్యాత్మిక సాధనలో గురుశిష్య సంబంధాలు మర్కట, మార్జాల కిశోర న్యాయాలుగా భాసిస్తాయంటారు పెద్దలు. కోతి పిల్ల తల్లిని అంటిపెట్టుకుని ఉండగా, పిల్లిపిల్ల తల్లి సంరక్షణలో జీవిస్తుంది. ఆధ్యాత్మిక సాధనలో శిష్యుడు, గురువును సంపూర్ణంగా నమ్మక ముందు మర్కట కిశోర న్యాయంగానూ, నమ్మిన తరవాత మార్జాల కిశోర న్యాయంగానూ అలరారుతాయి. అంటే, సంపూర్ణ శరణాగతి పొందిన భక్తుడి యోగక్షేమాలు భగవంతుడే చూసు కుంటాడు. కష్టాలు ముంచుకు వచ్చినా భగవంతుడిపై భారం వేసి తనకు కాదు అన్నట్లు జీవించగల కర్తవ్య పరాయణత్వం ఉంటే సుఖసంతోషాలకు లోటుండదు. సాధనలో ఆ మెట్టుదాకా ఎదిగిన తరవాత సాధకుడిని ఏ కష్టాలూ బాధించవు. మిగిలేది అంతటా ఆనందమే! మానవ జన్మ దేవదేవుని ప్రాప్తి కోసం నిర్దేశితమైంది. ఆ భగవత్ ప్రాప్తి కేవలం ఈ భూమిపైనే సాధ్యం. భక్తి ప్రపత్తి, ఆరాధన, ఆర్తి కలగలిపి సేవిస్తే భగవంతుడు మానవులకు ప్రాప్తిస్తాడని ఎందరో విశ్వసిస్తారు. ఆ ప్రాప్తిని అనుభవించి ఆ అనుభవాన్ని సర్వవ్యాప్తం చేయడమే శరణాగతి. అంతరనుభవంతో తాదాత్మ్యం చెందుతూ కీర్తన చేస్తే భగవంతుడు వశం అవుతాడు.

## అసెంబ్లీలో బీసీలకు తీర్మానం చేసిన విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా మంత్రి పదవులకు కూడా వర్తింప చేయాలి.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో కూడా 42 శాతం వర్తింపజేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ తో కలిసి లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజ్వేషన్లను కల్పిస్తూ తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మీ చేతిలో ఉన్న మంత్రివర్గంలో కూడా బీసీలకు 42 శాతం వాటా కల్పించి నిజంగా కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని నిరూపించుకొవాలని అన్నారు.

## నేషనల్ కమిషన్ చైర్మన్‌ను కలిసిన గిరిజన సంఘాల నాయకులు

- **ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై కమిషన్‌కు ఫిర్యాదు**



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**
ఎల్ బి నగర్ నియోజక వర్గం హస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్‌పై అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. అయితే, ఇప్పటికీ వరకు ఆయనను అరెస్ట్ చేయకపోవడంతో గిరిజన సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గిరిజన సంఘాల నాయకులు గురువారం నాడు ఢిల్లీలోని లోక్ నాయక్ భవన్ లో జాతీయ ఎస్సీ ఎస్టీ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేసిన గిరిజన సంఘాల నాయకులు ,గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ అశోక్ రాథోడ్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ ,బంజారా విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు, ఫిర్యాదుకు స్పందించిన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ తక్షణమే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి నోటీసులు జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గిరిజన సంఘాల నేతలు మాట్లాడుతూ – "ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో సుధీర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఏసీబీ వలలో జీడిమెట్ల విద్యుత్తు ఎ .ఇ సురేందర్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**



జీడిమెట్ల డివిజన్ టీజీ పీసీఎల్ ఎ.ఇ సురేందర్ రెడ్డి ఫిర్యాదుధారుని యొక్క భవనానికి కేబుల్ వేసేందుకు మరియు 11 కేవీ లైన్‌ను తరలించడానికి కావాల్సిన పనిని పూర్తి చేయడానికి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు, అయితే ఎ ఇ సురేందర్ రెడ్డి బాధిత వ్యక్తి నుంచి అధికారిక సహాయం చేసేందుకు ఆతని నుండి రూ.30,000/- వేల లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారుల చేతికి పట్టబడ్డ టి.జి.పి.సి.ఎల్, జీడిమెట్ల డివిజన్ యొక్క ఎ.ఇ. – ఎస్. సురెందర్ రెడ్డి దీంతో ఆయన ను అరెస్టు చేసి విచారణ చేస్తున్నారు, కాగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వ అధికారీ అయినా లంచం అడిగితే 1064కు డయల్ చేయండి అంటూ రాష్ట్ర ఏసీబీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## స్వచ్ఛంద సంస్థ వృద్ధులకు సహాయం అందజేత



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 27 :**
చౌటుప్పల్ మండలం లోని, మసీదు గూడెం, కుంట్ల గూడెం, నేలపట్ల, జై కేసారం , ఎస్ లింగోటం, తంగడపల్లి , కొయ్యలగూడెం గ్రామలలో స్వచ్ఛంద సేవా సంస్థ హెల్పేజ్ ఇండియా & హై రేడియస్ ఆధ్వర్యంలో చేతి కర్రలు క్వాడ్రైపాడ్ (ట్రైపాడ్) వాకర్స్ వీల్ చైర్స్ మొత్తం 124 ఐటమ్స్ ఇవ్వడం జరిగినది .హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ తురక షద్రక్ మాట్లాడుతూ హెల్పేజ్ ఇండియా జీవనోపాధి వృద్ధుల సంఘాలకు డిజేబుల్ డివైస్ డిస్ట్రిబ్యూషన్ చేయటం జరిగింది హెల్పేజ్ ఇండియా వృద్ధుల కోసం పని పనిచేస్తుంది తెలియజేసినారు ఈ కార్యక్రమములు అన్నియు మిస్టర్ మిర్నాల్ శ్రీకాంత్, ఆసీస్ కుమారు, యేతేంద్ర యాదవ్ గారు హెల్పేజ్ ఇండియా స్టేట్ ఎడ్ ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అన్ని గ్రామాల లీడర్స్ అంజయ్య, శంకరయ్య , మల్లయ్య , శాస్త్రి, పెద్దలందరూ వాలంటీర్లు – ధనలక్ష్మి, డిల్లి శ్రీలత , వరకాల స్వప్న , బండి సుజాత , మహేశ్వరి, కుడికాల సరిత కృతజ్ఞతలు తెలియజేసినారు .

## కోహెడ మార్కెట్ పై సీఎం ను కలిసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి, చైర్మన్ చిలుక



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో గురు వారం నాడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిపిన ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిలు కలిసి కోహెడ మార్కెట్ గూర్చి చర్చించారు,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని అసెంబ్లీ లోని సిఎం ఛాంబర్ లో ఇబ్రహీంపట్నం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి కోహెడ లో ఏర్పాటు చేయబోయే నూతన మార్కెట్ పై చర్చించారు,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిస్తూ సంబంధిత మార్కెటింగ్ శాఖ ఉన్నత అధికారులను పిలిచి కోహెడ మార్కెట్ కి సంబంధించిన పరిపాలన అనుమతులు వేగవంతం చేయాలని ఆదేశించారు,త్వరలో మార్కెట్ ప్రాజెక్ట్ పైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశాలు ఇచ్చారు, అలాగే కోహెడ లో ఏర్పాటు చేయబోయే సమీకృత మార్కెట్ దేశంలో నే ఆదర్శంగా ఉండేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు.సిఎం ఓఎస్డీ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యాదాద్రి డీసీపీ ఆకాంక్ష యాదవ్ ని సన్మానించిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు

- **గ్రామాల్లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఉన్నందున, పోలీస్ ఏర్పాటు చేయాలని కోరారు.**
- **పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**




**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27**
యాదాద్రి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ ని డిసిపి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన, బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ,బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని, మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, డాల్ఫిన్ హోటల్ ,స్వర్ణ గిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళలపై జరుగుతున్న, దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో బి.ఎస్.పి.రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సామాజికవేత్త కొడారి వెంకటేష్,ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు,సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆపదొస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులే

- **సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్**
- **నీర్నెములలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభ**




**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27:**
నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు ఆపద వస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులేనని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో బుదవారం రాత్రి జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం ప్రజల ఓట్ల కోసం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ ఒక్క పార్టీ కృషి చేయడం లేదని ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం ప్రజలతో మమేకమై ఆపద వస్తే వారికి అండగా నిలిచేది ఎర్రజెండా నేనని అన్నారు.పాలకవర్గాలు ప్రజలను కేవలం ఓటర్లుగానే చూస్తున్నారని విమర్శించారు. చట్టసభల్లో ప్రజా సమస్యల గురించి ప్రస్తావించే నాయకులు లేరని ఏ గ్రామానికి వెళ్లిన సమస్యలు కోకోల్లలుగా ఉన్నాయని, అనేక ఆశలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. పోరాడే వారికే గ్రామాలలో పట్టం కట్టే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అవకాశాలు ఇవ్వాలని ప్రజల్ని కోరారు.పల్లె పల్లె తిరిగి ప్రజా సమస్యల్ని అధ్యయనం చేసే మండల నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం పైళ్ళ ఆశయ్య ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి పాలన చేస్తున్నదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర గ్రామ సభ్యులు పైల ఆశయ అన్నారు. వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో, అమలు చేయలేదని రైతు రుణమాఫీ,రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని మహాలక్ష్మి పేరిట 2500 ప్రతి మహిళకు ఇస్తామని చెప్పి, వాటి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం హామీలుగానే ఇచ్చారని విమర్శించారు. పాదయాత్ర బృందం గ్రామంలో పర్యటించి పలు సమస్యలను పరిశీలించడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ మంచినీటిని అందించే, ట్యాంకులు మెట్లు లేక గత రెండు సంవత్సరాల నుండి శుభ్రతకు కు నోచుకోలేదని, ట్యాంకుల పైన మూతలు లేకపోవడంతో, కోతులు అందులోనే స్థానాలు చేస్తూ కలుషితం చేస్తున్నాయని అట్టినీటినే గ్రామ ప్రజలందరూ స్నానాలకు భోజనం వండుకోవడానికి వాడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే నుండి కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆసిఫ్ నగర్ 100 సంవత్సరాలకు పైబడిన ఆలాద్రి బ్రిడ్జి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, తలుపుల వద్ద నూతన బ్రిడ్జి వంతెన నిర్మించాలని, పాదయాత్ర బృందం డిమాండ్ చేయడం జరిగింది. నీర్నెముల శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య, అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాదయాత్ర బృందం రథసారధి జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గొరిగి సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మేడి గణేష్, చానకొండ రాము, బొడిగ రజిత, కొమ్ము అంజమ్మ, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు నగేష్ సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం బండ జగన్మోహన్ రెడ్డి,బోయిని మల్లేశం, నాగటి లక్ష్మణ్, నాగటి మహేష్, బల్లెం సత్తయ్య,ఆవులమల్లేష్ ఏశబోయిన రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 27 :**



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పత్రిక ప్రకటన ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన మొదటి ప్రభుత్వం నుండి నేటి వరకు అన్ని ప్రభుత్వాలు మాదిగలను వాడుకొని మోసం చేస్తున్నారు, మాదిగ ఉప కులాలను మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించి మాదిగలకు ఇస్తున్నామని చెబుతూ కాలం గడుపుతున్నారు ఇప్పటికైనా అసలైన మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు .

### కందికంటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ముస్లీం మహిళలకు చీరల పంపిణీ



**వెలుతురు, సరూర్ నగర్, మార్చి 27:**
రంజాన్ పండుగను పురస్కరించుకొని గురు వారం నాడు కందికంటి శంకరయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ గౌడ సంక్షేమ సంఘం భవనం లో 200 మంది పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో లింగోజిగూడ కార్పొరేటర్ శ్రీ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ,హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ డైరెక్టర్ బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, మాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేరా బాలకిషన్, కందికంటి శంకరయ్య గౌడ్ ఫౌండేషన్ నిర్వాహకులు కందికంటి శ్రీధర్ గౌడ్, కందికంటి రాజు గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్, మహ్మద్ ఖాజా బాయ్, మహ్మద్ గౌస్ మరియు పలువురు మైనారిటీ కార్యకర్తలు తదితరులున్నారు.

## రామకృష్ణశర్మ-మంజుల దంపతులకు ఉగాది పురస్కారాల ప్రదానం....



**వెలుతురు,సిటీ కల్చరల్ మార్చి 27 :**
సాహిత్య, సంగీతం రంగంలో విశేషంగా రాణిస్తున్న ప్రముఖ కవి వే మూరి అనంత రామకృష్ణశర్మ, ప్రముఖ గాయని వేమూరి మంజుల దంపతులకు ఉగాది పురస్కారం– 2025 వరించింది. తెలుగు భాష చైతన్య సమితి ఆధ్వర్యంలో శ్రీవి శ్వావసునామ సంవత్సర సంద ర్భంగా రవీంద్రభారతిలో ఉగాది కవి స మ్మేళనం, వివిధ రంగాల ప్రముఖులకు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతి థిగా ప్రముఖ కవి, వక్త, ఆధ్యాత్మికవేత్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీ దుగా రామకృష్ణశర్మ, మంజులతో పాటు పలువురిని పురస్కారాలతో సత్కరించి ప్రసంగించారు. సంస్థ నిర్వాహకులు బడే సాబ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నా రు.

## స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎంఏ మజీద్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27**
స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం ఏ మజీద్, రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్ లో బార్ అసోసియేషన్ సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల చీఫ్ ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది వై కృష్ణారెడ్డి, ఎన్నికల అధికారిగా దంతూరి సత్తయ్య వ్యవహరించారు. ఉపాధ్యక్షులుగా యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి మొగులయ్య, సంయుక్త కార్యదర్శిగా సంగిశెట్టి బాలరాజు, కోశాధికారిగా బి డేవిడ్, క్రీడ సంస్కృతిక కార్యదర్శిగా బి. దినేష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా యేల్ల శ్రీశైలం, నోముల స్వామి, కునూరు శ్రీనివాస్, గుంటోజు కనకాచారి ఎన్నికయ్యారు.

## చిప్పలపల్లి ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

- **అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27**
నీరునెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ, గతవారం అకాల మరణం పొందిన చిప్పలపల్లి ముత్తయ్య కుటుంబానికి 12,200 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల, ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా, నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద బాసటగా నిలుస్తామని, జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరుపేదలకు చేదోడు వాదోడుగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్య ప్రకాష్ రావు జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి మార్చి 27 వెలుతురు:**
కూకట్ పల్లీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణ పల్లి సూర్యరావు పాల్గొని సూర్యప్రకాష్ రావుని ఘనంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చౌదరి సూర్యారావు, జి పాపారావు, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, విశాల్ సాగర్, మంజునాథ్, క్రాంతి, నరేష్, నాగశెట్టి, శ్రీధర్, రమేష్, సూరిబాబు, అఖిలేష్, కొండప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కు గడ్డం రంజిత్ రెడ్డి ని ఆహ్వానించిన యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్...



**కూకట్ పల్లి మార్చి 27 వెలుతురు:**
పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా లోని ఈద్గా వద్ద డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎం.పి గడ్డం రంజిత్ రెడ్డిని గురువారం యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, ఫారూఖ్, ఖలీమ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్జ్ పనులను వేగవంతం చేయాలి

- అసెంబ్లీ ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు మార్చి 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో గతం లో ఏర్పడి నిమ్జ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు గురువారం అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో (2011 వ సంవత్సరం లో ) ఏర్పాటైన నిమ్జ్ ప్రాజెక్ట్ లోని కంపెనీలకు సంబంధించి పనులు ప్రారంభించిన ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదు అని కావున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి , పనులను త్వరగా పూర్తి చేయాలని, దీని ద్వారా జహీరాబాద్ నియోజవర్గ ప్రజలకు ఉపాధి కలుగుతుంది అని కోరారు. అదేవిదంగా జహీరాబాద్ నియోజవర్గం లోని బాలికల ఉర్దూ మీడియం కళాశాలలో లెక్చరర్లు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు అని వెంటనే ప్రభుత్వ లెక్చరర్లు ను నియమించి నియోజకవర్గ విద్యార్థినుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

## జిల్లా రచయితల సంఘం యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభా పురస్కారం -2025



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27**
యాదాద్రి జిల్లా కుమారి పడమటి అన్విత రెడ్డి పుట్టింది సామాన్య రైతు కుటుంబం. స్వయంకృషితో చదివి ఏం. బి. ఏ పట్టను అందుకున్నారు. పర్వత రోహణపై ఉన్న మక్కువతో శేఖర్ బాబు మార్గదర్శనంలో ఒక్కో పర్వతాన్ని అధిరోహిస్తూ ఈనాడు శిఖరాయ మానమై నిలిచారు మౌంట్ ఖిలిమంజారో, మౌంట్ ఎల్ బ్రస్, మౌంట్ ఎవరెస్ట్, మౌంట్ విన్సన్, మౌంట్ ఆకాంగోవా వంటి ప్రపంచస్థాయి అతి ఎత్తైన శిఖరాలను అధిరోహించారు. భువనగిరికి తెలంగాణ రాష్ట్రానికి తరగని ఖ్యాతిని అపాదించి పెట్టారు. ప్రస్తుతం ట్రాన్సెండ్ అకాడమీ సీనియర్ ఇన్స్ట్రాక్టర్ గా సేవలు అందిస్తూ, యువ పర్వతా రోహకులకు మార్గదర్శనం చేస్తున్నారు. అలాంటి ఓ గొప్ప కీర్తి, స్ఫూర్తి కుమారి పడమటి అన్వితారెడ్డి శ్రీ విశ్వావసు



ఉగాది సందర్భంగా ఉత్తమ ప్రతిభ పురస్కారంతో సంతృప్తిస్తూ అభినందిస్తున్నాం. గడ్డం శీను , కుమారి పడమటి అన్విత రెడ్డిని కలిసి సంతోషాన్ని వ్యక్తం చేశారు

## డయల్ యువర్ డిఎంకు విశేషణ స్పందన

- డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్

**జహీరాబాద్ వెలుతురు మార్చి 27:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డిపోలో గురువారం డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ దయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికుల నుండి 08 విజ్ఞప్తులు స్వీకరించారు. అందులో ముఖ్యంగా మహాలక్ష్మీ పథకం ద్వారా పెరిగిన ప్రయాణికుల సంఖ్య కు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచవలెనని, చించోలి రూట్ లో బస్సు సర్వీసు కల్పించమని, జహీరాబాద్ బీదర్ మధ్య షటిల్ సర్వీసులు నడపాలని, నారాయణఖేడ్ రూట్ లో సాయంత్రం బస్సులు ఏర్పాటు చేయమని తదితర విజ్ఞప్తులు ఫోన్ ద్వారా ప్రయాణికుల నుండి స్వీకరించి పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ తెలిపారు.



**ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాలు:**
జహీరాబాద్ ఆర్టీసీ డిపోలో ఫిబ్రవరి నెలలో అత్యుత్తమ ప్రదర్శనతో డిపోకు విశిష్ట సేవలు అందించిన డ్రైవర్ కండక్టర్ లు, శ్రామిక్, మెకానిక్ లకు " ప్రగతి చక్ర పురస్కారాలు" ఇవ్వడం జరిగింది. ఉత్తమ ఉద్యోగుల స్ఫూర్తితో మిగిలిన ఉద్యోగులు సైతం ఉత్తమ ప్రదర్శన తో డిపో అభివృద్ధికి పాటుపడాలని డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తోపాటు అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ తిరుమలేశ్, అవార్డ్ గ్రహీతలతో పాటు డ్రైవర్ కండక్టర్ లు గ్యారేజ్ సిబ్బంది ఇతర సూపర్ వైజర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగువారి పండగ ఉగాది

**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ మరియు తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్తంగా నిర్వహించిన " విశ్వావసు " ఉగాది సమ్మేళనం రవీంద్ర భారతి వేదికగా ఘనంగా జరిగింది. సభకి అధ్యక్షత వహించిన ప్రముఖ కవి విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి భారత దేశ





వ్యాప్తంగా వేర్వేరు పేర్లతో ఉగాది వేడుకలు ఆయా ప్రాంతీయ సంప్రదాయాలను అనుసరించి జరుగుతాయని ,ప్రకృతి మార్పులకు అనుగుణంగా జరుపుకునే మన పండుగలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త గట్టు అరుంధతి రంగాచార్యులు విశ్వావసు నామం యొక్క అర్థ వివరణ చేసారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు మాట్లాడుతూ ఉగాది పండుగ నాటి పంచాంగ శ్రవణ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్. పి.తేజవత్ రామ్ దాస్,గంటా మనోహర్ రెడ్డి, సి. పి. రెడ్డి,నక్క శ్రీనివాస్ యాదవ్, అంజనీ కుమారి, పి.సరోజినీ దేవి ప్రసంగించారు. కార్యక్రమ ప్రారంభంలో డా.రాధా కుసుమ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది . వివిధ రంగాలలో సేవ లభించిన పలువురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలలు అందుకున్న వారిలో కనకయ్య ముదిరాజూ, డాక్టర్ రూపు కుమార్ డబ్బి కార్, వేమూరి రామకృష్ణ, వేమూరి మంజుల, కర్ణాటక రాములు గౌడ్, శ్రీమతి పాలడుగు సరోజినీ దేవి, వెంకటేశ్వర్లు, మోసం దామోదర్ రావు తదితరులకు సత్కారం జరిగింది. పి. బడే సాబ్ ఈ కార్యక్రమ సమన్వయ కర్తగా వ్యవహరించారు.

## ఘనంగా కీర్తిశేషులు గుండగోని మైసయ్య గౌడ్ వర్ధంతి

**గట్టుప్పల్ వెలుతురు మార్చి 27:**
గురువారం రోజున గట్టుప్పల్ మండలం తెరట్పల్లి గ్రామంలోని కీర్తిశేషులు గుండగోని మైసయ్య బాబాయ్ గారి 26 వ వర్ధంతి కార్యక్రమం గట్టుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని నివాళులు అర్పించి మాట్లాడుతూ పేద ప్రజల కోసం పోరాడుతున్నటువంటి బడుగు బలహీన వర్గాల నాయకుడిని అకారణంగా చేనేత కార్మికుల సమస్యల పరిష్కార కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ తీరేట్పల్లి గ్రామానికి రావడానికి చూసినటువంటి నరహంతక నక్సలైట్లు కిరాతకంగా కాల్చి చంపి పేద ప్రజలకు తీరని అన్యాయం చేయడం జరిగింది ఎంతోమంది జాతీయ వాదనలను తయారు చేసినటువంటి మైసయ్య బాబాయ్ని అకారణంగా పుట్టినటువంటి నక్సలైట్లు నేడు నేడు పుట్టగతి లేకుండా పోవడం జరిగింది ఇలాంటి ఎంతో మంది జాతీయవాదులను చంపిన నక్సలైట్లు నేడు తెలంగాణ



రాష్ట్రమే కాదు దేశవ్యాప్తంగా ఉనికిని కోల్పోయే పరిస్థితికి వచ్చింది విదేశీ సిద్ధాంతాన్ని పట్టుకొని ఈ దేశంలో విస్తరించాలని ప్రయత్నాలు ఫలించకుండా కనుమరుగైపోవడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం, జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, జిల్లా నాయకులు ఒంగరి రఘు, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లప్ప, బండమీద కిరణ్, కంటాల బ్రహ్మయ్య, గూడూరు మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ?.

## ల్యాప్ టాప్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్...



**కూకట్ పల్లి మార్చి 27(వెలుతురు):**
ల్యాప్ టాప్ దొంగతనాలకు పాల్పడుతున్నా ఓ వ్యక్తిని కెపిహెచ్బి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. గురువారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి శ్రీనివాసరావు నిందితుడి వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు కు చెందిన జివ్వ గణేష్ (26) మేస్త్రి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతనికి కుమార్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. మేస్త్రి పనిచేసి ఏం సాధించలేవు అని సులువుగా ఎలా డబ్బులు సంపాదించాలో నేర్పిస్తానని ముంబైకి తీసుకెళ్లి దొంగతనాలు ఏ విధంగా చేయాలో నేర్పించేవాడు. సులువుగా డబ్బు సంపాదించాలని ఆశతో కెపిహెచ్బి కాలనీ ప్రాంతంలో సాఫ్ట్వేర్, ఉద్యోగులు ,విద్యార్థులు అద్దెకు ఉంటున్న ఇండ్లను టార్గెట్ చేశాడు. వారు ఆదమరచి నిద్రిస్తున్న సమయంలో చేతివాటం చూపెట్టి ల్యాప్ టాప్ లు చోరీ చేసేవాడు. ల్యాప్ టాప్ లు దొంగతనాలకు గురవుతున్నాయని పలువురు విద్యార్థులు కేపిహెచ్బి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



గురువారం కె.పి.హెచ్.బి పెట్రోల్ బంకు వద్ద అనుమానంగా తిరుగుతున్న గణేష్ నీ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా కూకట్పల్లి, మియాపూర్ , కె.పి.హెచ్.బి ప్రాంతాల్లో మొత్తం పది ల్యాప్ టాప్ లు దొంగిలించినట్టు పోలీస్ విచారణలో నిందితుడు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి సుమారు ఆరు లక్షల విలువగల ఆరు ల్యాప్టాప్ లు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలిస్తున్నట్లు ఏసిపి తెలిపారు.

## పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్రజ్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27**

జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పోస్టుల భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్రజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని బస్తీ దవాఖానాల యందు మెడికల్ ఆఫీసర్ (1), స్టాఫ్ నర్స్ (1), సహాయ సిబ్బంది (2), చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఎన్.సి.డి. విభాగం నందు స్టాఫ్ నర్స్ (1) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు కార్యాలయ పనివేళలలో ఉదయం 10.30 గం౹౹ల నుండి సాయంత్రం 5 గం?ల లోపు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, వివరాలను జిల్లా అధికారిక వెబ్సైట్ https://mancherial.telangana.gov.in లో సంప్రదించాలని తెలిపారు.

## పార్టీ కార్యకర్త కు ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే కిశోర్



**వెలుతురు, సూర్యాపేట జిల్లా, మార్చి 27:**
సూర్యాపేట్ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండలం లక్ష్మిదేవికాలువ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్త పాక్రేపాటి వెంకటేష్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు , ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించారు అలాగే భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్త కావడంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డా.గాదరి కిశోర్ కుమార్ వెంకటేష్ కు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్ కాపీలు మరియు పోస్టుమార్టం రిపోర్టులను భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది. దీంతో ఆయన కుటుంబానికి మంజూరైన భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును గురు వారం నాడు వెంకటేష్ కుటుంబ సభ్యులకు ?2,00,000/-(రెండు లక్షల రూపాయల) చెక్కును మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామి వారి ఒడిబియ్యంతో భక్తులకు అన్న సంతర్పణ







**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 27 :**
పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామివారి ఒడిబియ్యం వండి భక్తులకు గురువారం అన్నదాన కార్యక్రమం, మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. దీనిలో భాగంగా దేవస్థాన కమిటీ స్వామివారి ఒడిబియ్యాన్ని వండి భక్తులకు అన్నసంతార్పణ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయం అద్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం,ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్,గౌరవ అద్యక్షుడు గుజ్జులా సురేందర్ రెడ్డి,గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్, బడుగు మాణిక్యం,కమిటీ సభ్యులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉష్కాగుల శ్రీను, ఉదరి శ్యామ్,ఎలుకరాజు మల్లేష్ (నాగరాజు),కానుగు శేఖర్,తూర్పునూరి మల్లేష్ గౌడ్,తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,నకరకంటి శ్రీశైలం, చెవగొని మహేష్ గౌడ్,ఉయ్యాల పల్లవి,బడుగు పద్మ, ఉదారి యాదయ్య,నల్ల గణేష్ యాదవ్, మరియు అన్నదానం పోషకులు ప్రియాంక హాస్పటల్ శ్వేత ప్రియాంక సుధీర్,బాల్యం వెంకటచలపతి, నాంపల్లి శ్రీను, ఉదరి మరయ్య, చెవగొని రమేష్ గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయం అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ దాఖలు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 27 :**




చౌటుప్పల్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికలకు గురువారం రోజు వరకు కొందరు నామినేషన్ దాఖలాలు చేశారు ఈ ఎన్నికలకు నామినేషన్లకు సమయం చివరి తేదీ 28 - 3 - 2025, నామినేషన్ల పరిశీలన 29 - 3 - 2025, ఉపసంహరణకు తుది గడువు 01 - 04 - 2025, ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు తేదీ 03 - 04 - 2025 అని ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధా కిషన్ రావులు తెలిపారు .

## మోరి లలో మట్టిని, ఇసుకను తీసి శుభ్రం చేయించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
వచ్చేది వర్షాకాలం కాబట్టి వర్షపునీలు రోడ్ల పైన మరియు గల్లీలలో నిలువుగా ఉండకుండా ముందు జాగ్రత్తగా మోర్లను గురువారం రోజున హిమాయత్ నగర్ లోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదేశాల మేరకు పోసుకుపోయినా మట్టిని వెనుక తీసి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ రాజేంద్రప్రసాద్, నవీన్ జైస్వాల్ సందీప్, శేఖర్, జగదీష్ మరియు ఏఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బార్ అసోసియేషన్ కు నూతన కార్యవర్గం ఎన్నిక.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24**
బెల్లంపల్లి బార్ అసోసియేషన్ కు గురువారం జరిగిన ఎన్నికల్లో, అంకెమ్ శివకుమార్, అధ్యక్షునిగా, చేను రవికుమార్, జనరల్ సెక్రెటరీగా, ఉపాధ్యక్షులుగా గాజం అనిల్, కుమార్, ఎన్నికయ్యారు, కోశాధికారిగా యు, కుమార్, లైబ్రేరియన్ గా, నల్లుల సంగీత, సభ్యులుగా, బన్న శ్రీనివాస్, అడ్డూరి ప్రతాప్, మహమ్మద్ జుబేర్, లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దాట్ల సతీష్ కుమార్ తెలిపారు. అనంతరం స్వీట్లు పంచి, టపాకాయలు కాల్చి, కోర్టు సముదాయం నుండి బజార్ ఏరియా వరకు బ్యాండు, భజంత్రీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా, అధ్యక్ష, కార్యదర్శులు, మాట్లాడుతూ, మాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అన్నివేళలా అందుబాటులో ఉండి, న్యాయవాదులకు ఇళ్లస్థలాలతోపాటు, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఓట్లు వేసి గెలిపించినందుకు జూనియర్స్, సీనియర్ న్యాయ వాదులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.



# మైనార్టీ యువత రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27**

తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా మైనార్టీ కమ్యూనిటీ, ముస్లిం మైనార్టీ కమ్యూనిటీలకు చెందిన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి వ్యాపారాలను ప్రారంభించడంలో సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం పథకం ప్రారంభించిందని, అర్హులైన క్రైస్తవ, ముస్లిం మైనార్టీలకు గరిష్టంగా 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించి 70 శాతం నుండి 100 శాతం వరకు రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, రేషన్కార్డు వివరాలు దరఖాస్తు ఫారంలో ఇవ్వబడతాయని, రేషన్కార్డు అందుబాటులో లేని సందర్భంలో మాత్రమే అభ్యర్థి మీ-సేవ ద్వారా జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. ముస్లిం మైనార్టీకి చెందిన వారు బి.సి.-ఈ, క్రైస్తవ మైనార్టీకి చెందిన వారు బి.సి. -సి, బాపిస్ట్ సర్టిఫికెట్లు తప్పక సమర్పించాలని తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు 21-55 సం?లు (అమలు చేసిన సంవత్సరం జూలై 1 నాటికి), వ్యవసాయం, అనుబంధ రంగాలకు 21-60 సం?ల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 5వ తేదీ https://tgobmmsnew.cgg.gov.in/commonregistration.action చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తు ప్రతిని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్-5లో గల జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో కార్యాలయ పనివేళలలో సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9989165891, 8886737682 నంబర్లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా ఇందిరా మహిళా శక్తి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27**

మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మెప్మా పి.డి. మారుతి ప్రసాద్ లతో కలిసి ఎ.పి.ఎం.లు, మండల సమాఖ్య నాయకులు, కార్యదర్శులు, సభ్యులు, ఆర్.పి.లు, సి.ఓ.లు, టి.ఎం.సి. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సూక్ష్మ పరిశ్రమల క్రింద 5 వేల 684 యూనిట్లు ప్రతిపాదించగా 90 శాతం గ్రౌండింగ్ జరిగిందని తెలిపారు. ఇందులో మొబైల్ ఫిష్, మిల్క్ పార్లర్లు, మేకలు, గొర్రెలు, కోళ్ళ పెంపకం ఇతర వివిధ రకాల విభాగాలతో వ్యాపార రంగంలో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చిన్న వ్యాపారాలతో పాటు బోర్ డ్రిల్లింగ్, కుట్టు మిషన్లు, వ్యవసాయ డ్రోన్లు, ఫ్లయాష్ బ్రిక్, కకూన్ త్రెడ్ తయారీ, పౌల్ట్రీ షెడ్లు వంటి రంగాలలో అవకాశం కల్పించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రుచికరమైన తెలంగాణ పిండి వంటల తయారీ చేపట్టినట్లయితే శిల్పారామంలో ఒక స్టాల్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవిత భీమా, ప్రమాద భీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం స్త్రీ నిధి పథకంలో మందమర్రి టౌన్ లెవల్ ఫెడరేషన్ సంస్థ రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచినందున సంస్థ సభ్యులకు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న డిల్లీ లో "బీసీల పోరు గర్జన" జయప్రదం చేయాలి.

- గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**

జంతర్ మంతర్ లో ఏప్రిల్ 2న "బీసీల పోరు గర్జన" సభను జయప్రదం చేయాలని గురువారం రోజున హైదరాబాద్ చిక్కడపల్లిలోని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుగూరి దుర్గయ్య గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్,గౌడ సంఘం వర్కింగ్ చైర్మన్ బాలగౌని వెంకటేష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతగాని ఐలన్ గౌడ్ మరియు నాగభూషణం లున్నారు. 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేసిన రేవంత్ రెడ్డి గారికీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నాము. 134 బీసీ కులా సంఘాల నుండి రాష్ట్ర అధ్యక్షా, కార్యదర్శులు..హాజరుకావాలని వారు కోరారు. ప్రతి కులం నుండి వారి వారీ వృత్తి పనిముట్లు, వారీ సంస్కృతికి వైభవాన్ని డిల్లీ లోచాటలన్నారు. 31వ తేదీన ఉదయం 7గం,,లకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి డిల్లీ కీ బయలుదేరాలి.

# వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27**




దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని, అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, అలింకో సంస్థ ప్రతినిధులు డా. రంజిత్రెడ్డి, రిషిగుప్తాలతో కలిసి దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించాలని, అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టీఫెన్ హాకిన్ పూర్తి అంగవైకల్యం కలిగి కదలలేని స్థితిలో మనోధైర్యంతో ఉత్తమ శాస్త్రవేత్తగా ఎదిగాడని, దివ్యాంగులకు ఆదర్శంగా నిలిచాడని, సాధించాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. కొంత మంది 70 నుండి 90 శాతం వరకు అంధత్వం కలిగి ఉంటారని, అటువంటి వారికి కంటి లెన్సు అందించి కంటి చూపు మెరుగుపర్చవచ్చని తెలిపారు. చెవుటి దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. దివ్యాంగత్వం ఉన్న వారు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేస్తూ సాధారణ ప్రజల లాగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పుట్టిన పిల్లలలో ఏమైనా దివ్యాంగ లోపాలు గుర్తించినప్పుడు చిన్నతనం నుండి వారికి ప్రత్యేక అవసరాలను అందించాలని తెలిపారు. ఎంతటి సమస్య ఎదురైనా ముందడుగు వేయాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, అధైర్యపడకుండా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. సైనికులుగా పని చేసి ప్రమాదాలలో కాలు, చేతులు కోల్పోయిన వారికి రోబోటిక్ అవయవాలు ఏర్పాటు చేయడంతో వారు అందరిలా సాధారణ జీవితం గడుపుతారని, ఏ సందర్భంలోను ధైర్యాన్ని కోల్పోకూడదని తెలిపారు. అలింకో సంస్థ ద్వారా 17 లక్షల 50 వేల రూపాయల విలువ గల వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, బ్రెయిలీ కిట్లు, సి.పి. చైర్లు మొత్తం 215 ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, దివ్యాంగత్వం ఉన్న వారు సహాయ ఉపకరణాల ద్వారా సామాన్య జీవితం గడపవచ్చని తెలిపారు. శిబిరంలో సహాయ ఉపకరణాలు పొందిన వారు వాటిని ఉపయోగించే విధానంపై శిక్షణ పొందాలని, సంబంధిత పరికరాలలో ఏమైనా సమస్య తలెత్తినట్లయితే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, భోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్కుమార్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27**



ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి సెర్ప్ సి. ఈ.ఓ. దివ్య దేవరాజన్తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభవృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఐ.కె.పి. ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు, యూనిక్ డిజేబులిటీ ఐ.డి. కార్డుల జారీ, దివ్యాంగులకు సదరం శిబిరాల నిర్వహణ, మరణించిన వృద్ధాప్య పింఛన్దారుల స్థానములో స్పౌజ్లకు పింఛన్ మంజూరు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో అర్హులైన కుటుంబాలను గుర్తించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, స్వయం సహాయక సంఘాలకు విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారీకై కేటాయింపు, జిల్లా కేంద్రంలో మహిళ శక్తి భవన నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కొరకు ఐ.కె.పి. ఆధ్వర్యంలో రబీ ధాన్యం కొరకు అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో ఐ.కె.పి. ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమీషన్ పెండింగ్ ఉన్న ప్రాంతాలలో త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన గన్నీ సంచులను అందించాలని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు చేపట్టిన యూనిక్ డిజేబులిటీ ఐ.డి. కార్డుల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ను అభినందించారు. దివ్యాంగుల కొరకు సదరం శిబిరాలు ఏర్పాటు చేసి సహాయ ఉపకరణాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వయోవృద్ధులు మరణించినట్లయితే వారి స్పౌజ్లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తమ పరిధిలో డెత్ మార్కింగ్, పర్మనెంట్ మైగ్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో భాగంగా కుటుంబ పెద్ద మరణించినట్లయితే 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా మహిళ సంఘాలకు పెట్రోలు బంక్ లు నిర్వహించేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన లభించే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారీ చేసేందుకు అవకాశం కల్పించాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే విధంగా ప్రతి మండలంలో ఒక రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రమాద భీమా అవకాశం కల్పించడం జరిగిందని, సంబంధిత పత్రాలు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐ.కె.పి. ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డులను జారీ ప్రక్రియలో ప్రజలందరికీ తెలిసే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిఆరు. సదరం క్యాంపుల నిర్వహణ, పరికరాలు సమకూర్చడం చర్యలతో పాటు దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులను గుర్తించి పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రతి పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసే విధంగా స్వయం సహాయక సంఘాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా సంఘాలలో ఎవరైనా సభ్యులు ప్రమాదవశాత్తు / సాధారణ మరణం పొందినట్లయితే వారి కుటుంబానికి భీమా వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎల్.డి.ఎం. తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




# "అలహాబాద్ హైకోర్టు తీర్పును నిలిపివేసిన సుప్రీమ్ కోర్టుకు కృతజ్ఞతలు"



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**

సుప్రీం కోర్టు అల్లాహాబాద్ హైకోర్టు ఆదేశాన్ని నిలిపివేసిందిబీ బాలల హక్కుల కోసం "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అల్లియన్స్" బాధితురాలి తరఫున ప్రాతినిధ్యం వహించనుంది.

భారతదేశం సుప్రీం కోర్టు బుధవారం, 11 ఏళ్ల బాలిక యొక్క స్థనాలను పట్టడం, ఆమె పైజామాను చింపడం, ఆమెను కల్వర్టు కిందకు లాగడం ఈ చర్యలు అత్యాచార ప్రయత్నంగా భావించలేవని అల్లాహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పును నిలిపివేసింది. "స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్)" ఈ నిర్ణయాన్ని బాలల హక్కుల రక్షణకు ఒక ప్రముఖమైన అడుగుగా పరిగణించింది.

ఉన్నత న్యాయస్థానం "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అల్లియన్స్" (జె. ఆర్. సి. ఎ) ద్వారా ఈ తీర్పు పై దాఖలైన ప్రత్యేక అనుమతి పిటిషన్ను ఆమోదించి, జె . ఆర్.సి.ఎ ను బాధితురాలి తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు అనుమతి ఇచ్చింది. "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి)" - 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీఓలతో పనిచేస్తున్న బాలల రక్షణ, బాలహక్కుల నెట్వర్క్, బాధితుల గౌరవం, హక్కుల రక్షణకు నిరంతర న్యాయం జరిగేలా ఈ చట్టపరమైన పోరాటాన్ని నేతృత్వం వహిస్తుంది.

సంగారెడ్డి, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బాలహక్కుల రక్షణ కోసం పని చేస్తున్న "స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్), జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి) తో భాగస్వామిగా ఉంది.

"స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న తెలిపారు, "దేశంలో ఏ ఒక బాలిక కూడా అన్యాయానికి గురైతే, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్ (జె. ఆర్. సి) ఆమెతో నిలబడి ఉంటుంది. ఈ కేసును సుప్రీం కోర్టు సుమోటుగా అనుసరించి న్యాయవ్యవస్థ బాలహక్కుల పట్ల సున్నితంగా స్పందిస్తోంది. ఈ బాలికకు న్యాయం సాధించడానికి జె . ఆర్.సి ఏదీ మిగులుకోకుండా ప్రయత్నించనుంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి) బాలల కోసం న్యాయమైన ప్రపంచం కోసం పోరాడుతుంది, మేము బాల్యావివాహం, బాలల లైంగిక వేధింపులు, బాల కార్మికత వంటి నేరాలను జిల్లాల్లో నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నాము."

అల్లాహాబాద్ హైకోర్టు తీర్పును నిలిపివేసినప్పుడు, సుప్రీం కోర్టు ఈ తీర్పును "దిగ్భ్రాంతికి గురిచేసే, సున్నితత్వం లేని తీర్పు" అని తీవ్రంగా వ్యాఖ్యానించింది.

ఈ అంశాన్ని స్వయంగా పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్టు బెంచ్ , జస్టిస్ బి.ఆర్. గవాయి , జస్టిస్ ఏ.జి. మసీహ్, హైకోర్టు ఆదేశంలో సున్నితత్వం లేనిదిగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు, ఆ వ్యాఖ్యలను "దిగ్భ్రాంతిని కలిగించేదిగా, చట్టం విలువలకు అర్థం లేకుండా ఉంది" అని పేర్కొన్నారు.

"ఈ వ్యతిరేక తీర్పులో, ముఖ్యంగా ప్యారాగ్రాఫ్లు 21, 24 , 26 లోని కొన్ని వ్యాఖ్యలు, తీర్పును ఇచ్చిన వ్యక్తి యొక్క అనుహ్యతను పూర్తిగా ప్రదర్శిస్తున్నాయని చెప్పడంలో మాకు బాధగా ఉంది. నాలుగు నెలల చర్చ తర్వాత ఇచ్చిన ఈ తీర్పు, చట్ట నియమాల మౌలిక సూత్రాలతో పూర్తిగా విరుద్ధంగా ఉండే అన్యాయమైన దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తుంది," అని బెంచ్ తెలిపింది.




"మూడున్నర సంవత్సరాలపాటు ఎఫ్.ఐ.ఆర్ నమోదయ్యేలా చేయలేదు, 3 సంవత్సరాల పాటు చట్టపరమైన చర్యలు ప్రారంభించకుండానే కొనసాగాయి. ఒక బీద మరియు సంరక్షణ అవసరమైన బాలికకు ఈ దీర్ఘకాలిక చర్యలేమి చేయలేక పోవడం తీవ్ర అన్యాయం. మన సుప్రీం కోర్టు మా సూచనను ఆమోదించినందుకు మేము సంతోషించాము, బాధితురాలికి మద్దతు ఇవ్వడం, పోరాడడం కోసం మేము కట్టుబడి ఉన్నాము," అని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అల్లియన్స్ , బాధితురాలి కుటుంబానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రచనా త్యాగి తెలిపారు.

ట్రయల్ కోర్టు, పవన్, ఆకాశ్ అనే నిందితులను, 376 ఐపీసీ సెక్షన్, పోక్సో చట్టం 18 సెక్షన్కు అనుబంధంగా, అత్యాచారం చేయడానికి ప్రయత్నం చేసినట్లు భావించి సమన్లు పంపింది. అయితే, అల్లాహాబాద్ హైకోర్టు, బాలిక యొక్క స్తనాలను పట్టుకోవడం , ఆమెను కల్వర్టు కిందకు బలవంతంగా లాగడం, ప్రజలు ఆ దారిలో వచ్చే సమయానికే తప్పించుకోవడం "అత్యాచార ప్రయత్నం" (376/511 ఐపీసీ) లేదా "అత్యాచారం" (376 ఐపీసీ) శిక్షలను ఖరారు చేయడానికి సరిపడే అంశాలు కాదు అని తీర్పు ఇచ్చింది. దీని ఫలితంగా, ఆరోపణలు 354 (B) ఐపీసీ, పోక్సో చట్టం 9/10 సెక్షన్లకు మార్పు చేయబడింది. తదనంతరం, సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కేసులో పాల్గొన్న అన్ని పక్షాలకు నోటీసులు జారీ చేసింది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అల్లియన్స్ ఇప్పుడు న్యాయపరమైన చర్యలను ముందంజ వేసి, బాధితురాలి గౌరవం, హక్కులు పరిరక్షించబడటానికి, న్యాయం జరిగేలా చేయనుంది.

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్


- వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం




**నల్గొండ, మార్చి27( వెలుతురు):**
నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

## నిశ్చితార్థం అయిన తర్వాత బట్టతల ఉందని పెళ్లికి నిరాకరణ

- మనస్తాపంతో యువకుడి బలవన్మరణం



**హైదరాబాద్,మార్చి27( వెలుతురు):**
నిశ్చితార్థం అయిన తర్వాత పెళ్లికి యువతి నిరాకరించడంతో యువకుడు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఈ విషాదకర ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. గుజరాత్‌కు చెందిన ప్రకాష్‌మాల్ దంపతులకు ఇద్దరు కుమారులు.. వీరిలో చిన్న కుమారుడు పురోహిత్ కిషోర్ ఎంబీబీఎస్ డాక్టర్‌గా అల్వాల్ బస్తీ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు.. ఈ క్రమంలోనే.. కిషోర్‌కు కొన్నిరోజుల కిందట ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది. అంతా బాగానే ఉందనుకున్న క్రమంలోనే.. కిషోర్ కు బట్టతల ఉండడం, ఇతర కారణాల వల్ల ఆ అమ్మాయి అతనితో పెళ్లికి నిరాకరించింది.. దీంతో నిశ్చితార్థం అర్ధాంతరంగా రద్దయింది. ఆ తర్వాత కిషోర్ కు వివాహం చేసేందుకు కుటుంబసభ్యులు సంబంధాలను చూస్తున్నా కుదరడం లేదు.. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన కిషోర్ బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై ఇంట్లో నుంచి బటయకు వెళ్లాడు.. ఆ తర్వాత బొల్లారం వెళ్లి అక్కడ రైల్వేస్టేషన్ వద్ద వాహనాన్ని ఉంచాడు.. అనంతరం సమీపంలోని క్యావలరీ బ్యారక్ రైల్వేస్టేషన్ ప్రాంతానికి చేరుకున్న కిషోర్.. నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న హుజూర్‌సాహిబ్ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. గుర్తించిన రైలు లోకో పైలెట్.. జీఆర్పీ పోలీసులకు సమాచారాన్ని అందించారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డు చిరునామా ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. కిషోర్ మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కడప జడ్పి చైర్మన్‌గా రామగోవిందురెడ్డి

- ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటన
- వెంటనే ప్రమాణ స్వీకారం చేయించిన కలెక్టర్

**కడప,మార్చి27( వెలుతురు):**
కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా బి.మఠం మండలానికి చెందిన జడ్పిటిసి ముత్యాల రామగోవిందు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నికకు జెడ్పీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా కలెక్టర్ శ్రీధర్ వ్యవహరించారు. చైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో జడ్పీ చైర్మన్‌గా రామగోవిందరెడ్డిని ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికై- చైర్మన్ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జడ్పిటిసిలు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చైర్మన్ పదవికి నామినేషన్ ఒకటి మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామన్నారు. చైర్మన్ అభ్యర్థిని ఇద్దరు జెడ్పిటిసిలు బయపు రెడ్డి, ప్రసాద్ ప్రతిపాదించారని తెలిపారు. చైర్మన్ పదవికి మరొక ప్రతిపాదన అందలేదని చెప్పారు. కోరం పూర్తిగా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కడప ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా రామ గోవిందు రెడ్డిని ఎన్ని-కై-నట్లు- ప్రకటించామని పేర్కొన్నారు. వేదిక పైకి ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో సీఐలు, ఎస్సైలు, పోలీసులను మోహరించారు.


# కరీంనగర్ లో క్షుద్రపూజల కలకలం



**వరంగల్, మార్చి 27, ( వెలుతురు)**
మంత్రాలకు చింతకాయలు రాలవు అని కొందరు అంటారు కదా.. ఎందుకు రాలవో చూస్తామంటున్నారు కొందరు మాయగాళ్లు. ప్రజలను నమ్మించి, మాటల్తో మాయ చేసి ఓం భీమ్ భుష్ అని మంత్రాలు మాత్రం మారడం లేదు. ప్రస్తుతం అంతరిక్షంలో రాకెట్లు దూసుకెళుతున్నాయి. అరచేతిలోనే ప్రపంచాన్ని చూడగలుగుతున్నారు. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కానీ ఇలాంటి మూఢ నమ్మకాలు రాజ్యం ఏలుతున్నాయి. చేతబడి, క్షుద్రపూజల పేరుతో జనాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లాలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఏకంగా యువతి లోదుస్తులు క్షుద్ర పూజలలో కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. కోడిని బలిచ్చి, పసుపు, కుంకుమ నిమ్మకాయలతో పూజలు చేసినట్లు అనవాళ్లు ఉన్నాయి. క్షుద్రపూజలు చేసిన స్థలంలో యువతి లోదుస్తులు లభించాయి. యువతికి చేతబడి చేసినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయంలో మంత్రాల శబ్దాలు విని కొందరు రైతులు.. ఘటనా స్థలానికి చేరుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అక్కడ రైతులను చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీని వెనుక ఎవరున్నారు. ఆ ముగ్గులో ఉన్న దుస్తులు ఎవరివి అన్న కోణంలో పరిశీలిస్తున్నారు. ఎవరైనా యువకులు కావాలనే వశీకరణం పేరుతో ఇలాంటి చర్యలకు పాల్పడవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారుఎవరు చేశారో ఎందుకు చేశారో తెలీదు. కానీ రోడ్లపై ఇలా భయంకరమైన పద్ధతిలో పూజలు చేయడం గ్రామాల్లో సంచలనంగా మారింది. స్త్రీ ఆకారంలో ముగ్గు వేయడం.. అందులో ఓ యువతి లో దుస్తులు ఉండటం చూసి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సైకో పూజలు చేస్తుంది ఎవరు? చేయిస్తుంది ఎవరు పట్టుకుని జైల్లో వేస్తే.. వీళ్ల పవర్ ఏంటో తెలుస్తుందని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.మంత్రాల శబ్దం వస్తున్న వైపు నెమ్మెదిగా.. అడుగుల శబ్దం రాకుండా జాగ్రత్తగా వెళ్తున్నారు. ముందుకు వెళ్తున్నా కొద్దీ మంత్రాలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. స్టెతస్కోప్ అవసరం లేకుండానే.. వాళ్ల గుండె చప్పుడు వాళ్లకే వినిపించేంతగా భయం పెరుగుతోంది. అయినా సరే.. వెనక్కి వెళ్లకుండా ఈ మంత్రాల సంగతేంటో తెలుసుకోవాలని నిర్ణయించుకుని ముందుకే సాగారు. కాస్త దూరం వెళ్లిన తర్వాత ఓ పొలం దగ్గర.. ముగ్గురు వ్యక్తులు కూర్చుకుని కనిపించారు. వాళ్లు అక్కడ ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకు కాస్త వేగంగా అడుగులు వేసేసరికి.. ఆ అలజడి విన్న ముగ్గురు రైతులను చూశారు. ఇంకేముంది.. అన్నీ అక్కడే వదిలేసి మెరుపు వేగంతో అక్కడి నుంచి పారిపోయారు. వాళ్లను పట్టుకునేందుకు రైతులు కూడా ప్రయత్నించారు కానీ.. ఫలితం లేకపోయిందిఅప్పటివరకు ఆ ముగ్గురు కూర్చున్న దగ్గరి సన్నివేశం చూసి.. రైతులకు గుండెలు కడుపులోకి జారిపోయాయి. అక్కడ ఆ ముగ్గురు చేసింది.. మీరనుకున్నట్టుగానే క్షుద్రపూజే. అచ్చంగా పొలిమేర సినిమాలో చేసినట్టుగానే.. పసుపు, కుంకుమ, గులాల్‌తో ముగ్గేసి.. అందులో నిమ్మకాయలు పెట్టి, కోడిని కూడా బలిచ్చారు. అవన్నీ చూసి రైతులు భయపడగా.. అక్కడున్న మరో ఐటమ్ చూసి ఆశ్చర్యం కలిగింది. అదే.. అమ్మాయి లోదుస్తులు. అక్కడ క్షుద్రపూజ చేస్తున్నారు అందులో అమ్మాయికి చెందిన లోదుస్తులు ఉన్నాయంటే.. వాళ్లు ఎవరో యువతి మీద ఈ బ్లాక్ మ్యాజిక్ ప్రయోగిస్తున్నారని రైతులకు అర్థమైంది.గుండెలు గులాబ్ జాములయ్యే ఈ ఘటన.. జనగామ జిల్లాలోని పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో చోటుచేసుకుంది. ఈ క్షుద్ర పూజల విషయం గ్రామంలో తెలియటంతో.. గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అసలు ఆ క్షుద్రపూజలు చేసిన ముగ్గురు వ్యక్తులు ఎవరూ..? వాళ్లు ఏ అమ్మాయి మీద బ్లాక్ మ్యాజిక్ చేశారన్నది.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ప్రపంచమంతా విజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళుతుంటే.. మన వాళ్లు మాత్రం ఇప్పటికీ పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, నల్లకోడి, వెంట్రుకలు అంటూ క్షుద్రపూజలు, బ్లాక్ మ్యాజిక్ అంటూ ఇంకా అర్ధరాత్రులు భయపెట్టే విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వాటిని చూస్తూ జనాలు భయపడుతూనే ఉన్నారు. అందులోనూ.. ఈ తాజా ఘటనలో ఓ అమ్మాయికి చెందిన లోదుస్తులతో క్షుద్రపూజలు చేస్తున్నారంటే.. ఎంతకు దిగజారిపోయారన్నది అర్థం చేసుకోవచ్చుముగ్గులు, నిమ్మకాయలు వేసి క్షుద్ర పూజలు చేయడం ఇటీవల ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఓ పెద్ద మూఢ నమ్మకం అని వివరించనా.. కొంత మంది మాత్రం మూర?ంగా వ్యవహరిస్తూ.. ఇలాంటి పూజలు నిర్వహిస్తున్నారు. గుప్త నిధుల కోసం, ప్రత్యర్థులను నాశనం చేయడం కోసం క్షుద్రపూజలకు పాల్పడుతున్నారు కొందరు మూరులు.

# ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ మీటింగ్...ఫిక్స్






**హైదరాబాద్, మార్చి 27, ( వెలుతురు)**
బీఆర్ఎస్ ప్లీనరీ, సిల్వర్ జూబ్లీ వేడుకలకు సరైన వేదిక కోసం ఆ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే వరంగల్ నగర శివారులోని దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాలను ఆ పార్టీ నాయకులు పరిశీలించగా.. రెండ్రోజుల కిందట మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్ కేసర్ పేరు తెరమీదకు వచ్చింది.రాష్ట్ర రాజధాని, హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉండటం, బహిరంగ సభ కోసం జన సమీకరణకు వీలుంటుందనే ఉద్దేశంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా భావిస్తుండగా.. తాజాగా ఆ లొకేషన్ మరో చోటుకు షిఫ్ట్ అయినట్లు తెలుస్తోంది. పై మూడు ప్రాంతాలను కాదని, గులాబీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సూచన మేరకు బహిరంగ సభ నిర్వహణకు హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిని సెలెక్ట్ చేసినట్లు చర్చ జరుగుతోందిఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి ఎల్కతుర్తి శివారులోని ఓపెన్ ల్యాండ్స్ ను పరిశీలించారు. అక్కడ సువిశాలమైన స్థలం ఉండటంతో దాదాపుగా ఎల్కతుర్తినే ఫైనల్ చేసేందుకు ఇక్కడి నేతలు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అక్కడ భూములున్న నేతల నుంచి సభ నిర్వహణకు స్థలం ఇచ్చేందుకు అంగీకార పత్రాలు కూడా సేకరిస్తుండటంతో బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలకు ఎల్కతుర్తి వేదిక కానుందనే ప్రచారం జోరందుకుంది.బీఆర్ఎస్ పార్టీ 2001 ఏప్రిల్ 27న ఏర్పడగా.. పార్టీ ఆవిర్భవించి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2021 నవంబర్ లో దీక్షా దివస్ రోజున వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహణకు గులాబీ నేతలు కసరత్తు చేశారు. అప్పటికీ అధికారంలో ఉండటం, జన సమీకరణ ఈజీగా ఉంటుందనే ఉద్దేశంతో వరంగల్ నగర శివారులోని దేవన్నపేట ప్రాంతాన్ని ఎంపిక చేశారు.అక్కడున్న వ్యవసాయ పొలాలు, ఓపెన్ ల్యాండ్స్, వెంచర్లను చదును చేసి దాదాపు 15 లక్షల మందితో సభ నిర్వహించేందుకు కసరత్తు చేశారు. కానీ అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పాటు పార్టీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుని నిరసనలు చేపట్టారు. అయినా ఎలాగూ అధికారంలో ఉన్నామన్న ధైర్యంతో రైతుల నిరసనలను పట్టించుకోకుండా వారి భూములను బలవంతంగా సాఫ్ చేసేందుకు ప్రయత్నం చేశారు. కానీ చివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో 15 లక్షల మందితో నిర్వహించాలనుకున్న సభ కాస్త రద్దయ్యింది.ఇప్పుడు పార్టీ 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభకు మరోసారి ప్లాన్ చేశారు. ఇందుకు మొదట వరంగల్ శివారు దేవన్నపేట ప్రాంతాన్నే పరిశీలించారు. కానీ గతంలో ఇక్కడి రైతుల నుంచి వ్యక్తమైన వ్యతిరేకత దృష్టా ఆ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు సమాచారం . అనంతరం వరంగల్ భట్టుపల్లి ప్రాంతాన్ని కూడా చూశారు. కానీ అక్కడ అంత పెద్ద సభ నిర్వహణ సాధ్యం కాదన్న ఉద్దేశంతో భట్టుపల్లిని కూడా క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది.దేవన్నపేట, భట్టుపల్లి అనంతరం గులాబీ దళపతి కేసీఆర్ ఘట్ కేసర్ పేరును తెరమీదకు తెచ్చారు. అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించి, సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించారు. దీంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా అనుకున్నారు. కానీ కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడైన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ బాబు విజ్ఞప్తి మేరకు సభను ఘట్ కేసర్ నుంచి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తికి మార్చినట్లు తెలిసింది.ఎల్కతుర్తి హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోనే ఉండటం, ఇక్కడ సభ సక్సెస్ అయితే తనకు కూడా ప్లస్ అవుతుందన్న ఉద్దేశంతో ఎల్కతుర్తిలోనే సభ నిర్వహించేందుకు వొడితెల సతీశ్ బాబు పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, మరికొందరు నేతలు ఎల్కతుర్తి, గోపాలపూర్, చింతలపల్లి పరిసర ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలించారు.ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల జంక్షన్ గా ఉండటం, జన సమీకరణ, బహిరంగ సభకు వచ్చే వాహనాలకు ఎన్హెచ్ 563, ఎన్హెచ్ 765డీజీ రోడ్లతో మెరుగైన రవాణా సదుపాయం ఉంటుందన్న ఉద్దేశంతో దాదాపుగా ఎల్కతుర్తిని ఖరారు చేసినట్లు తెలిసింది.వరంగల్ లో గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా ఈసారి బీఆర్ఎస్ నేతలు పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ బహిరంగ సభకు ఎల్కతుర్తిని ప్రతిపాదించిన గులాబీ నేతలు ఇక్కడ భూములు ఉన్న రైతులు, బీఆర్ఎస్ నేతల నుంచి అంగీకార ఒప్పంద పత్రాలపై సంతకాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు బుధవారం కొంతమంది నుంచి సభ నిర్వహణకు స్థలం ఇచ్చేందుకు అంగీకార సంతకాలు తీసుకున్నారు.కాగా రాష్ట్రంలో బహిరంగ సభ నిర్వహణకు అనువైన ప్రదేశాల కోసం పరిశీలిస్తున్నామని, సభా వేదికను మాజీ సీఎం, గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ ఫైనల్ చేయాల్సి ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ నిర్ణయం తరువాతనే అధికారికంగా సభా వేదిక స్థలాన్ని ఖరారు చేసి, ప్రకటిస్తామని చెబుతున్నారు. రాష్ట్రంలో పరిస్థితుల దృష్ట్యా సభను గ్రాండ్ చేయడంపై ఫోకస్ పెట్టిన మాజీ సీఎం కేసీఆర్.. తమ సత్తా చాటేందుకు ఏ ప్రాంతాన్ని బహిరంగ సభకు ఎంపిక చేస్తారో చూడాలి.

## ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అర్హత

**వరంగల్, మార్చి 27, ( వెలుతురు)**
తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మ్మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చూట గూమి కూడినా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు సిద్ధమయ్యారు. నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని వారు ఎదురు చూస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారం కూడా మ్మొదలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవి వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న వారు పల్లెల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు.అయితే ప్రస్తుతం ముగ్గురు పిల్లు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి అవకాశం లేదు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. 1995 తర్వాత ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఈ నిబంధన చాలా మంది ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న నాయకులకు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నా.. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించడంపై తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సైతం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఈ నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బుధవారం అసెంబ్లీలో వెల్లడించారు. శాసనమండలిలో మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రణాళిక కోసమే గ్రామాలను విలీనం చేస్తున్నామని చెప్పారు. ప్రజల అభిప్రాయం మేరకు కలెక్టర్లు పంపించిన ప్రతిపాదనల ఆధారంగా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నామని సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గురించి కూడా ఆమె మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వేరే పథకం అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.కాగా, తెలంగాణలో మ్మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 1,14,620 వార్డులకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి సమర్పించింది. గతేడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం, జులైలో ఎంపీటీసీల పదవీకాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు తర్వాత నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే ఛాన్సుంది.



# కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

- ఏప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు




**హైదరాబాద్, మార్చి27( వెలుతురు):**
కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు-చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

# వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

- తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం



**చెన్నై, మార్చి27( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ-వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు-లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

# అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్

- బిజెపిలో చేరిన బిక్కవోలు ఎంపిటిసిలు




**కాకినాడ, మార్చి27( వెలుతురు):**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే ఎంపీలు మొదలుకొని.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.. తాజాగా, తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. బిక్కవోలులో పలువురు వైసీపీ ఎంపీటీసీలు పార్టీకి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ ఎన్నికల్లో తొస్సిపూడి ఎంపీటీ-సీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, రిటర్నింగ్ అధికారి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. టీ-డీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.. నూతన ఎంపీపీ సుమకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో, రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ ఎంపీపీ రాజీనామా చేయగా ఆ పదవికి నేడు ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. అయితే, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎంపీపీ స్థానం కోసం.. వైఎస్ఆర్సీపీకి చెందిన పదిమంది ఎంపీటీ-సీలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నట్టు- బీజేపీ నేతలపై విమర్శలు వినిపిస్తున్నాయి.. కో ఆప్షన్ సభ్యులు ఓట్లతో కలిపి బిక్కవోలు ఎంపీపీ పదవిని బీజేపీ దక్కించుకుంది.. రాష్ట్రంలో బీజేపీ తరపున ఎన్ని-కై-న మొట్టమొదటి ఎంపీపీ స్థానం ఇదే.. తొస్సిపూడికి చెందిన సుమా సూర్య చంద్రారెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం కొనసాగినట్టు- చెబుతున్నారు.. ఎన్నికకు కొద్దిసేపటి ముందే బీజేపీలో చేరి కండువాలు మార్చుకున్నారు ఎంపీటీ-సీలు..

# కేసుల ఉచ్చులో మాజీలు

**హైదరాబాద్, మార్చి27( వెలుతురు):**
కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని 2024 ఫిబ్రవరి లో ఆయనపై కోటగిరి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహేల్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహేల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఆర్మూర్‌కి ప్రాతినిధ్యం వహించిన మరో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోందట.





రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయంలో ఏం చేసినా నడుస్తుందిలే అన్నట్లు కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పేయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లైంట్లలో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.

# పోలీసులకు చిక్కిన లేడీ డాన్


**హైదరాబాద్, మార్చి27( వెలుతురు):**
గంజాయిని సరఫరా చేస్తూ ఒక లేడీ డాన్ మూడు రాష్ట్రాలను ముప్పుతిప్పలు పెడుతుంది. చివరకు హైదరాబాద్ ఎక్సైజ్ పోలీసులు లేడీ డాన్ సంగీత సాహును అరెస్ట్ చేశారు. ఒడిశాకు చెందిన సంగీత సాహు గంజాయిని అనేక మందికి సరఫరా చేస్తూ లక్షల రూపాయలను ఆర్జించారు. నాలుగేళ్ల నుంచి ఈ గంజాయి వ్యాపారంలోకి దిగిన లేడీ డాన్ సంగీత సాహు ఒడిశాతో పాటు తెలంగాణ రాష్ట్రాలలో అనేక మందికి గంజాయిని సరఫరా చేస్తుంది. రెండు చేతులా సంపాదిస్తుంది. పోలీసులకు చిక్కకుండా ఇన్నాళ్లు తప్పించుకుంది. గతంలో అనేక సార్లు సంగీత సాహు పోలీసులకు రికార్డులకు ఎక్కినప్పటికీ ఆమెపై పోలీసులు ఒక కన్నేశారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లోని గంజాయి వ్యాపారులతో టచ్ లో ఉండి వారికి సరఫరా చేస్తూ లక్షలు సంపాదిస్తూ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడింది. ఒడిశా రాష్ట్రంలోని కుర్ధా జిల్లాలోని కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీత సాహు భువనేశ్వర్ కు దగ్గరగా ఉండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో సులువుగా గంజాయి వ్యాపారాలను యధేచ్ఛగా నిర్వహిస్తుంది. పోలీసుల కళ్లు కప్పి



తప్పించుకుతిరుగుతూ వారిని ముప్పు తిప్పలు పెడుతుంది. అనేక మార్గాల ద్వారా గంజాయిని సరఫరా చేస్తూ వెంటనే తన అనుచరుల ద్వారా డబ్బును తెప్పించుకోవడం సంగీత సాహుకు అలవాటు. ఈ విషయం తెలిసిన పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంగీత సాహు కార్యకలాపాలపై ఒక కన్నేసి ఉంచారు. వివిధ రాష్ట్రాల గంజాయి వ్యాపారులతో ఫోన్ లోనే బేరాలు మాట్లాడుకుని వారికి యధేచ్ఛగా సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు అయితే తాజాగా హైదరాబాద్ లోని ధూల్ పేట్ లో గంజాయి వ్యాపారులకు 41.3 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ సంగీత సాహు పట్టుబడటంతో ఈమె వెలుగులోకి వచ్చింది. ధూల్ పేట్ లో కొందరు వ్యాపారులకు గంజాయిని సరఫరా చేసినట్లు తెలియడతో పాటు గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే సంగీత సాహుపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఇక మిగిలిన రాష్ట్రాల్లో కూడా అనేక కేసులున్నాయి. అయితే సంగీత సాహును అరెస్ట్ చేయడానికి ఒడిశాకు వెళ్లిన ఎక్సైజ్ శాఖ పోలీసులు అక్కడి పోలీసుల సహకారంతో అరెస్ట్ చేసి నగరానికి తీసుకు వచ్చారు. సోషల్ మీడియాలో వీడియోలు పోస్టులు చేస్తూ గంజాయి వ్యాపారాన్ని యధేచ్ఛగా నిర్వహిస్తున్న ఈ కిలాడీ లేడీ ఎట్టకేలకు కటకటాలపాలయింది.

# ఎస్ ఎల్ బీసీ ప్రమాదానికి మల్లెల తీర్ధమే కారణమా...

**మహబూబ్ నగర్, మార్చి27( వెలుతురు):**
టన్నెల్ లో ఇరుక్కుపోయిన వారి ఆచూకీ తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులుగా అనేక ప్రయత్నాలు చేస్తోంది. వివిధ రాష్ట్రాల సేవలను వినియోగించుకుంది. కేంద్ర బలగాలను కూడా రంగంలోకి దింపింది. అయినప్పటికీ ఇప్పటివరకు కేవలం రెండు మృతదేహాలను మాత్రమే వెలికి తీయగలిగింది. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో ఉన్న ఓ మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. అయితే అతనికి సంబంధించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో దుర్వాసన వస్తున్న నేపథ్యంలో రెస్క్యూ బృందాలు తవకాలు జరిపాయి. డి 1, డి 2 చోట కాకుండా.. ఇతర ప్రాంతాల్లో తవ్వకాలు జరపగా మృతదేహం ఆనవాళ్లు లభించాయి. గ్యాస్ కట్టర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ శిధిలాలను తొలగించారు. మృతదేహాన్ని బయటకి వెలికి తీశారు. ఘటన జరిగిన నెలరోజుల అనంతరం రెండో మృతదేహం లభించడం విశేషం. అయితే చనిపోయిన వ్యక్తి ఎవరనేది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టన్నెల్ కూలిపోయిన సంఘటన గత నెల 22న జరిగింది. అందులో 8 మంది చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు



తెలంగాణ ప్రభుత్వం ఆర్మీ, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైనర్స్, కేరళ కెడావర్ డాగ్ స్క్వాడ్ సేవలను వినియోగించుకుంది. ఇక సరిగ్గా 15 రోజుల క్రితం గురుప్రీత్ సింగ్ అనే కార్మికుడి మృత దేహం లభ్యమైంది. అప్పటినుంచి తవ్వకాలు చేపడుతున్నప్పటికీ మొన్నటి వరకు ఎటువంటి పురోగతి లభించలేదు. ఇక సోమవారం లో రెస్క్యూ ఆపరేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమీక్షలో టన్నెల్ పైకప్పు బలహీనంగా ఉందని.. అది ఏ క్షణమైనా కూలిపోతుందని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు,మంత్రులు తీసుకెళ్లారు. ప్రమాదానికి కారణం శ్రీశైలం ప్రాజెక్టు కాదని.. మల్లెలతీర్థం జలపాతమే కారణమని నీటి రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. మల్లెల తీర్థం జలపాతం నీరు ఊటనీరుగా మారి.. సొరంగం పై కప్పు కూలడానికి కారణమైందని చెబుతున్నారు. దేవాదుల ప్రాజెక్టును చలివాగుండం చేసిన విషయం తెలిసిందే. అలాగే మల్లెల తీర్థం కూడా కూలడానికి కారణమైందని తెలుస్తోంది. నిమిషానికి 3,000 లీటర్ల ఊట వస్తోందని.. ఇక్కడి నుంచి వచ్చే ఊట శ్రీశైలం ప్రాజెక్టు కాదని.. మొదటిదాకా శ్రీశైలం ప్రాజెక్టు వల్లే ఊట వస్తోందని వాదనలు ఉండేవని.. తమ పరిశీలనలో మల్లెల తీర్థం వల్లే ఊట వస్తోందని తేలిందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు.

# పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అడుగులు

**ఒంగోలు, మార్చి27( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్న పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి 81,900 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలు తేల్చింది ప్రభుత్వం. అయితే ఈ భారం రాష్ట్ర ఖజానాపై పడకుండా "ఆపరేషన్ మోడల్"లో అనుసంధానాన్ని పూర్తి చేయనుంది. దీనికి సంబంధించిన ఒక రూట్ మ్యాప్‌ని రెడీ చేస్తోంది ఏపీ ప్రభుత్వం. దీనికి సంబంధించిన అన్ని అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి లిఫ్టుల ద్వారా తరలించేందుకు అయ్యే విద్యుత్ వినియోగాన్ని ప్రాజెక్టు ప్రాంతంలోనే పంప్డ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి చేసి భారం తగ్గించవచ్చని చెప్పారు. దీనిపై సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఈ ఏడాది జూన్ 20 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదే ఏడాది అక్టోబర్ 20 కల్లా ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఆమోదం పొందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. పర్యావరణ అనుమతులు కూడా పొంది, త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు. పోలవరం-బనకచర్ల అనుసంధానానికి మొత్తం రూ.81,900 కోట్లు ఖర్చుకానుంది. ఈ అనుసంధానం ద్వారా రోజుకు 2 టీఎంసీలు డిశ్చార్జ్ అవుతుంది. 368.60 కిలోమీటర్లు ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తరలిస్తారు. మెయిన్ టన్నెల్ 20.50 కిలోమీటర్లు ఉండగా, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ 6.60 కిలోమీటర్లు, పైపులైను 17 కిలోమీటర్ల వరకు నిర్మిస్తారు. దీని కోసం మొత్తం 9 లిఫ్టులు వినియోగిస్తారు. 3,377 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు 15,300 ఎకరాల అటవీ భూమితో కలిపి మొత్తం 54,000 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ కోసం 5 గ్రామాల్లో 18 నివాస ప్రాంతాల వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. ఈ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం మొత్తం 3 సెగ్మెంట్లుగా చేపట్టనుంది. పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజ్ దిగువన ఉన్న పవిత్ర సంగమం వరకు తాడిపూడి వరద కాలువ ద్వారా 175 కిలోమీటర్ల వరకు 18,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. దీనికి 1,401 ఎకరాల భూమి అవసరం అవుతుంది. దీని కోసం రూ.13,800 కోట్లు ఖర్చు కానుంది. వైకుంఠపురం నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్



వరకు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తీసుకువెళ్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 83.40 కిలోమీటర్లు, 12.05 కిలోమీటర్లు పైపులైన్, 6 లిఫ్టులు నిర్మిస్తారు. 2,493 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తారు. 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ సెగ్మెంట్‌లోని బొల్లాపల్లి రిజర్వాయర్‌కు 152 టీఎంసీల లైవ్ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. ఇందుకు రూ.35,750 కోట్ల వ్యయం అవుతుంది.బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 109.80 కిలోమీటర్లు, పైపులైన్ 5.7 కిలోమీటర్లు, మెయిన్ టన్నెల్, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ నిర్మిస్తారు. దీనికి రూ.32,350 కోట్ల ఖర్చు అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తైతే రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు ఇవే. మొత్తం 12.4 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుంది. కాలువ ప్రవహించే సుమారు 400 కిలోమీటర్లు పొడవునా ఉన్న గ్రామాలకు తాగునీటి సమస్య తీరడంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. అలాగే 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. బొల్లాపల్లి రిజర్వాయర్‌లో మత్స్యసంపద... ఇలా వివిధ మార్గాల్లో ఏడాదికి రూ.12,294 కోట్ల సంపద సృష్టి జరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మరి ఏపీ ప్రభుత్వం వేస్తున్న ఈ అంచనాలు ఏ మేరకు సాకారం అవుతాయో చూడాలి

# విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

- నేడు విద్యుత్ కార్యాలయా వద్ద ధర్నాలకు సిపిఎం పిలుపు



**విజయనగరం, మార్చి27( వెలుతురు):**
సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని, ఆదానితో చేసుకున్న సెకి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 28న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు. విద్యుత్ సాకులు పుస్తకం విజయనగరం కోట వద్ద కార్మికులుతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎటు-వంటి విద్యుత్ చార్జీలు పెంచమని చెపుతూనె ట్రూఆప్ చార్జీలు, పేరుతో ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసింది మరల ఇప్పుడు సెకి ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గం అని తక్షణమే సెకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే మరో విద్యుత్ ప్రజా పోరాటం గా మారుతుందని హెచ్చరించారు. రేపు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

- డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి



**హైదరాబాద్, మార్చి27( వెలుతురు):**
అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

# కొడాలి నానికి జగన్ పరామర్శ

- ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా



**అమరావతి, మార్చి27( వెలుతురు):**
వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని ఫోన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని నిర్ధారించిన ఏఐజీ వైద్యులు.. వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు- వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటు-ందని నాని కుటు-ంబ సభ్యులకు ఏఐజీ డాక్టర్లు సమాచారం ఇచ్చారు. ఇక, డాక్టర్లతో మాట్లాడి కొడాలి నాని అనారోగ్యంపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బంధువులు, సన్నిహితులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో నాని ఆరోగ్యంపై ముందుగా వెల్లడించని వైసీపీ నేతలు.. అయితే, నిన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిరావడంతో హైదరాబాద్ లోని కొండాపూర్ గల ఏఐజీ ఆసుపత్రిలో అతడ్ని జాయిన్ చేశారు. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో కొడాలి నాని చికిత్స పొందుతున్నారు.

# పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లు

- కేరళ ప్రభుత్వం నిర్ణయం

**తిరువనంతపురం, మార్చి27( వెలుతురు):**
కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.

# పడకేసిన రియల్ ఎస్టేట్

**హైదరాబాద్, మార్చి27( వెలుతురు):**
మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది.



కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబట్టే ప్రయత్నం చేస్తోంది.హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగింపు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికి తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే ఆసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుండగా.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.. మార్కెట్ ఏం లేదు మార్కెట్ ఖతం కావడానికి కారణమైన హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు కృతజ్ఞతలు - అక్బరుద్దీన్ ఒవైసీ

# తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

- వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు

**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చే యడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాలు, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉన్నాయి. కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం మహిళలకు.. దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి.. స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల




రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి. ఎంపికైన వారికి 15 రోజుల పాట ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత యూనిట్లను మంజూరు చేసి.. అవసరం అయిన వారికి సహాయం చేస్తారు. ఇక యూనిట్ గ్రౌండ్ చేసిన వారికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిపుణుల ఆధ్వర్యంలో సాంకేతిక శిక్షణ ఇస్తారు. వ్యవసాయం కాకుండా ఇతర పథకాలకు దరఖాస్తు చేసిన వారి వయస్సు 21 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. వ్యవసాయ పథకాలకు అయితే 21 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు అర్హులు. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఏప్రిల్ 5 చివరి తేదీగా నిర్ణయించారు. తర్వాత ఏప్రిల్ 6 నుంచి 20 వరకు మండలస్థాయి కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. జూన్ 2 తర్వాత అర్హులకు మంజూరు పత్రాలు జారీ చేస్తారు.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్...



**హైదరాబాద్, మార్చి 26, ( వెలుతురు)**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ గురించి కొంతకాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఉగాది సందర్భంగా ఈ విస్తరణ జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నేతలు హాజరైన ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరిగాయి. పార్టీ అధిష్ఠానం ఈ విషయంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎవరికి కట్టబెట్టాలనే దానిపైనా అధిష్ఠానం ఓ అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది.కొత్త మంత్రివర్గంలో రెండు బీసీ, ఒక రెడ్డి, ఒక ముస్లిం, ఒక ఎస్సీ సామాజిక వర్గాలకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తుండగా, ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి పేరు ప్రముఖంగా ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ మీర్ అమీర్ అలీఖాన్‌కు అవకాశం ఉండగా, ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు కూడా చర్చలో ఉంది.అయితే, ప్రస్తుత మంత్రివర్గంలోని ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ఊహాగానాలు సాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావును తప్పించే సూచనలు కనిపిస్తున్నాయి. వరుస వివాదాల్లో చిక్కుకున్న కొండా సురేఖ పదవి కోల్పోతారనే చర్చ పార్టీ వర్గాల్లోనూ జరుగుతోంది. కొత్త మంత్రివర్గ జాబితా మరో రెండు రోజుల్లో బయటపడే అవకాశం ఉంది. ఈ విస్తరణతో రేవంత్ రెడ్డి టీమ్‌లో కొత్త ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశిస్తున్నాయి.

## నలుగురికి అవకాశం

తెలంగాణలో కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఈమేరకు కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక చొరవ చూపుతోంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, మీనాక్షి నటరాజన్, కేసీ వేణుగోపాల్‌లతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశంలో క్యాబినెట్‌లో నలుగురు కొత్త మంత్రులను చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఈ నిర్ణయం ఉందని తెలుస్తోంది.కొత్తగా మంత్రులుగా చేరనున్న వారిలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జి. వివేక్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఉన్నట్లు సమాచారం. ఈ నలుగురూ విభిన్న సామాజిక వర్గాల నుంచి వచ్చినవారు కావడం గమనార్హం. వాకిటి శ్రీహరి ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ బీసీలకు ప్రాధాన్యతనిచ్చే కాంగ్రెస్ విధానాన్ని ప్రతిబింబిస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రోడ్లు- భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడిగా, పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. జి. వివేక్, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతగా, పార్టీకి కొత్త ఊపు తెచ్చే అవకాశం ఉంది. సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రాంతీయ సమతుల్యతను సాధించేందుకు ఎంపికయ్యారు.ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్‌లో 12 మంది మంత్రులు ఉండగా, గరిష్టంగా 18 మంది వరకు ఉండే అవకాశం ఉంది. ఈ విస్తరణతో ఆరు ఖాళీల్లో నాలుగు భర్తీ కానున్నాయి. ఈ చర్చల్లో ప్రాంతీయ, సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, గత ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ విస్తరణతో పార్టీలో అసంతృప్తిని తగ్గించి, ప్రభుత్వ పనితీరును మరింత బలోపేతం చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించనుంది. కొత్త మంత్రుల ఎంపికతో ప్రభుత్వంలో సమతుల్యత, సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించనున్నాయి.

## గేయ్ మార్చేసిన ధన్య బాలకృష్ణ

ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది తాజాగా దాన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ ను మించిన అందం మీది అంటూ కుర్రాళ్ళు కామెంట్స్ చేస్తున్నారు.



## నితిన్‌కు క్షమాపణలు చెప్పిన ఆది పినిశెట్టి



టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ నటించిన తాజా చిత్రం రాబిన్ హుడ్. ఛలో, భీష్మ చిత్రాలను తెరకెక్కించిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఎక్స్‌ట్రార్డినరి మ్యాన్ తర్వాత నితిన్ తో మరోసారి జత కట్టింది శ్రీలీల. అలాగే ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో క్యామియో రోల్ పోషించనున్నాడు. ఇక కేతిక శర్మ స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నితిన్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు మరో నటుడు ఆది పిని శెట్టి. అదే సమయంలో ఒక విషయంలో తనను క్షమించాలని నితిన్ ను కోరాడు. ఈ మేరకు ఆది పినిశెట్టి చేసిన ట్వీట్ ఇప్పుడు వైరలవుతోంది. గత నెలలో ఆది పినిశెట్టి హీరోగా నటించిన శబ్దం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో లక్ష్మీ మేనన్ హీరోయిన్ గా నటించింది. ఆకట్టుకునే కథా, కథనాలు, విజువల్స్, బీజీఎమ్ ఇలా శబ్దం సినిమాలో చాలా పాజిటివ్ అంశాలు ఉండడంతో ఆడియెన్స్ ను బాగానే మెప్పించింది. అయితే శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో నితిన్ ఒక ట్వీట్ చేశాడు. ఆది పినిశెట్టితో పాటు శబ్దం మూవీ యూనిట్ కు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అయితే తన సినిమా ప్రమోషన్ల లో బిజీగా ఉన్న ఆది పినిశెట్టి నితిన్ ట్వీట్ కు రిప్లై ఇవ్వలేకపోయాడట. ఈ క్రమంలోనే నితిన్ సినిమా రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో ఆది పినిశెట్టి ట్వీట్ పెట్టాడు. నితిన్ కు సారీ చెబుతూ రిప్లై ఇచ్చాడు. 'ఇంత లేట్ అయినందుకు సారీ. అప్పుడు శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో ఇష్యూ ఉండడం వల్ల సరిగ్గా స్పందించలేకపోయాను. ఇంత లేటుగా రిప్లై ఇస్తున్నందుకు సారీ' అని ట్వీట్ చేశాడు. అలాగే నితన్ రాబిన్ హుడ్ సినిమా యూనిట్ కు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పాడు ఆది పినిశెట్టి. ప్రస్తుతం ఈ ట్వీట్ కూడా నెట్టింట వైరలవుతోంది.

## అన్నపూర్ణ స్టూడియో పేరుతో మోసాలు చేస్తున్న కేటుగాళ్లు..ఆ వదంతులు నమ్మొద్దు..!

ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు ఏ రేంజ్‌లో పెరిగిపోతున్నాయో మనం చూస్తూనే ఉన్నాం. ఉన్నత చదువులు చదువుకున్న వాళ్లు కూడా కొన్ని సందర్భాలలో సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన కూడా వీరి ఆగడాలు ఆగడం లేదు. అన్ని రంగాలపై సైబర్ నేరగాళ్లు దృష్టి పెట్టగా, సినిమా ఇండస్ట్రీలో సైబర్ మోసాల తరహాలో అనేక మోసాలు జరుగుతూ ఉంటాయి. ఫలానా వారి పేరు చెప్పి అవకాశాలు ఇస్తామని చెప్పి లక్షలు లక్షలు దోచుకుంటున్నారు. ఇండస్ట్రీకి చెందిన పెద్దలు ఇలాంటి విషయాలలో అప్రమత్తం చేస్తున్న కూడా ఏదో ఒక చోట కేటుగాళ్లు మోసాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పేరును ఉపయోగించుకుని కొందరు మోసాలకు పాల్పడుతున్నారట. తమకు అన్నపూర్ణ స్టూడియోలో తెలిసిన వారు ఉన్నారు. అక్కడ జరిగే సినిమా షూటింగ్స్‌కి, సీరియల్ షూటింగ్స్‌కి మిమ్మల్ని తీసుకు వెళతాం. అక్కడ నటించే అవకాశం ఇప్పిస్తామని నటీ నటులను, సాంకేతిక నిపుణులను సైతం కొందరు మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో తమ పేరిట బయట జరుగతున్న మోసపూరిత ప్రక్రియలపై వారు స్పందించారు. అన్నపూర్ణ స్టూడియోస్ లో పని చేసేందుకు జాబ్ ఆఫర్స్ అంటూ కొన్ని ఫేక్ వార్తలు ప్రచారం జరుగుతున్నాయి . వాటిని ఎవరు నమ్మొద్దని తెలియజెప్పారు. నటీనటులు, టెక్నీషియన్స్ గా తీసుకుంటామని మా పేరిట కొందరు తప్పుడు ఆఫర్స్ ఇస్తున్నారు . దీనిపై అందరు దృష్టి పెట్టాలి. అన్నపూర్ణ స్టూడియోస్ ఎప్పుడూ ఎవరి దగ్గరా డబ్బులు ఛార్జ్ చేయదు. ఆడిషన్స్ అయినా మరే ఇతర అంశాల్లో అయినా కూడా తాము డబ్బులు తీసుకోము. ఎవరికైనా మా పేరుతో తప్పుడు సంప్రదింపులు వస్తే మా మెయిల్ ద్వారా తమని రీచ్ అవ్వొచ్చని వారు సూచించారు.

## ఎన్టీఆర్‌తో తెలుగులో మాట్లాడిన జపాన్ అభిమాని



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర ప్రమోషన్స్‌లో బిజిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన తారక్ అక్కడి మీడియాతో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే ప్రమోషన్స్ అనంతరం అభిమానులను కలుసుకున్న తారక్‌కి ఒక లేడి అభిమాని షాక్ ఇచ్చింది. ఆమె తారక్ వద్దకి వచ్చి.. తారక్ అన్న నేను ఆర్ఆర్ఆర్ సినిమా చూసి తెలుగు నేర్చుకున్నాను. నేను మీతో తెలుగులో మాట్లాడలని రెండు ఏండ్ల నుంచి ఈ తెలుగు బుక్‌ని పట్టుకుని తిరుగుతున్నాను. మీరు నా లైఫ్‌కి స్ఫూర్తి.. అని ఆమె చెప్పాగా.. తారక్ మాట్లాడుతూ.. మీరు మా అందరికీ పెద్ద స్ఫూర్తి అంటూ ఆ అభిమానికి ఆటోగ్రాఫ్‌ని ఇచ్చిన వీడియోను పంచుకున్నాడు. నేను జపాన్ వెళ్లిన ప్రతిసారి నాకు అందమైన జ్ఞాపకాలను అందిస్తుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. ఒక జపనీస్ అభిమాని నాతో సినిమా చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని చెప్పడం నన్ను నిజంగా కదిలించింది. సినిమా, భాషల పట్ల ప్రేమికుడిగా ఉన్న నాకు, ఒక సినిమా రెండు సంస్కృతుల మధ్య సేతువుగా పనిచేసి, ఒక అభిమానిని ఒక కొత్త భాష నేర్చుకునేలా ప్రేరేపించడం అనేది నేనెన్నటికీ మరచిపోలేని విషయం. భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తూ ఇలాంటి అద్భుతాలను సృష్టిస్తుండటం మరోసారి దాన్ని జరుపుకోవడానికి కారణం అయింది. జపనీస్ అభిమాని నాతో తెలుగులో మాట్లాడినప్పుడు, ఆమె కళ్లలో పట్ల ఉన్న ఆరాధన.. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అంకితభావం నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఒక సినిమా కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, భాషలను, సంస్కృతులను కలపడానికి ఇంతటి శక్తిని కలిగి ఉంటుందని ఆ క్షణంలో నేను గ్రహించాను. ఇది నా జపాన్ పర్యటనలోనే అత్యంత ప్రత్యేకమైన అనుభవంగా మిగిలిపోయిందంటూ తారక్ రాసుకోచ్చాడు.

## వరుస సినిమాలతో హిట్ కొట్టేస్తున్న రష్మిక

### ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు

### ఆమె కారు ఖరీదే రూ. 2 కోట్లు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. ప్రస్తుతం వరల్డ్ వైడ్ మారుమోగుతున్న పేరు. యానిమల్, పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇటీవలే ఛావా సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో గత రెండేళ్లలో మూడు పాన్ ఇండియా చిత్రాలకు ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం తెలుగుతోపాటు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది ఈ అమ్మడు. ఇటీవలే సికందర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల పోర్బ్స్ నివేదిక రష్మిక సంపాదనను బయటపెట్టింది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. రష్మిక ఆస్తులు రూ.66 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు వసూలు చేస్తుందట. ఇదిలా ఉంటే.. సాధారణంగా సినీరంగంలో హీరోహీరోయిన్స్ ఖరీదైన స్వాంకీ కార్లలో దిగడం కొందరు బాలీవుడ్ స్టార్లకు సాధ్యం అని భావిస్తాం.. తాజాగా నేషనల్ క్రష్ సైతం ఖరీదైన కారుకు ఓనర్ అయ్యింది. ఇటీవలే ఆమె మెర్సిడెస్ బెంజ్ ఎస్ 450ని కొనుగోలు చేసింది. ఈ కారు ధర దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని టాక్. నిజానికి సినీతారలకు ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. చాలా మంది తారలు రోల్స్ రాయిస్, లంబోర్గినీ, మే బ్యాక్ వంటి ఖరీదైన కార్లలో సందడి చేస్తుంటారు. ఇక ఇప్పుడు రష్మిక సైతం లగ్జరీ కారులో షికారు చేస్తూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం రష్మిక గ్యారేజీలో 5 రకాల లగ్జరీ బ్రాండ్ కార్లు ఉన్నాయి. ఈ కార్ల కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది.



## విక్రమ్ సినిమాకు ప్రమోషన్ నిల్

### ఆశాజనకంగా లేని కలెక్షన్లు




చియాన్ విక్రమ్ తమిళ హీరో అయిన తెలుగులోను ఆయనకి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. విక్రమ్ సినిమాలని ప్రేక్షకులు ఎంతో ఆదరిస్తుంటారు. అయితే అపరిచితుడు తరువాత మళ్లీ విక్రమ్ ఆ రేంజ్ సక్సెస్ చూడలేకపోతోన్నాడు. ఇటీవల విక్రమ్ చేసిన ప్రయోగాలన్నీ కూడా విఫలం అయ్యాయి. తంగలాన్ అంటూ విచిత్ర ప్రయోగం చేసి చాలా కష్టపడ్డాడు. కాని ఆ సినిమాకి రావల్సినంత గుర్తింపు రాలేదు, మూవీ కూడా సక్సెస్ కాలేదు. అయితే తాజాగా విక్రమ్ హీరోగా అరుణ్ కుమార్ వీర ధీర శూరన్ అనే చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో వీర ధీర శూర అనే టైటిల్‌తో వచ్చింది. అయితే ఈ రోజు ఉదయం థియేటర్లలో విడుదల కావలసిన ఈ సినిమాకు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విడుదలపై మధ్యంతర నిషేధం విధించడంతో ఉదయం 9 గంటలకు పడాల్సిన షోలు అన్నీ క్యాన్సిల్ అయ్యాయి. 'వీర ధీర శూర పార్ట్ 2' చిత్రాన్ని హెచ్.ఆర్ పిక్చర్స్ పతాకం మీద రియా శిబు ప్రొడ్యూస్ చేయగా, ఈ మూవీ రిలీజ్ మీద స్టే కోరుతూ ముంబైకు చెందిన ప్రొడక్షన్ కంపెనీ బీ4యు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. చిత్ర నిర్మాణ సంస్థ తమకు శాటిలైట్ హక్కులను విక్రయించిందని, అయితే ఒప్పందం ప్రకారం విడుదలకు ముందు సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ (ఓటిటి) హక్కులను విక్రయించకూడదు. కాని దానిని ఉల్లంఘిస్తూ నిర్మాత డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ అమ్మేశారని తమ పిటిషన్ లో పేర్కొంది.దీంతో మూవీ రిలీజ్ మీద మధ్యంతర నిషేదం విధించింది. పివిఆర్, ఐనాక్స్ వంటి మల్టీప్లెక్స్ స్క్రీన్లలో ఉదయం 9 గంటలకు షెడ్యూల్ చేసిన షోలు అన్నిటినీ క్యాన్సిల్ చేశారు. ఓవర్సీస్‌లో షోలు కూడా పడాల్సి ఉంది. కానీ అక్కడ షోలు క్యాన్సిల్ అయ్యాయ్ అని సమాచారం. గురువారం వీరధీరశూర పార్ట్ 2 రిలీజ్ కాగా, బుకింగ్స్ ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రమోషన్లు కూడా అంతగా జరగలేదు. ఒక రోజు విక్రమ్ టీమ్ వచ్చి మీడియాని కలిసి, ప్రెస్ మీట్ పెట్టి ఇంటర్వ్యూలు ఇచ్చి వెళ్లిపోయారు. తమిళంలో కూడా బుకింగ్స్ అంతగా ఏమి లేవు. వీర ధీర శూర సినిమా వస్తున్నట్టుగా మాకు తెలీదే అంటూ కొంత మంది సెటైర్లు కూడా వేస్తున్నారు. ఢిల్లీ హైకోర్టు షాక్ ఇవ్వడానికి ముందు కూడా ఎర్లీ మార్నింగ్ షోస్ టికెట్స్ కొన్నవారే కరువయ్యారు. అసలు విక్రమ్ మూవీకి ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చింది అని అందరు ముచ్చటించుకుంటున్నారు.

## రామ్‌చరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన సాయిధరమ్‌తేజ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నేడు తన 40వ పుట్టినరోజుని జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సినీ ప్రముఖులంతా సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి చరణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపగా.. తాజాగా సాయిధరమ్ తేజ్ చరణ్‌కి స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపాడు. 'నీ బండ బావమరిది, బండ ప్రేమ తప్ప ఏమి ఇవ్వగలుగుతాడు.. తీసుకో బావ నా ఈ బండ ప్రేమను' అంటూ ఎక్స్ వేదికగా తన బావ చరణ్‌కి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపాడు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## పలువురు శాసన మండలి సభ్యులకు వీడుకోలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 27:**
శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న తొమ్మిది మంది సభ్యులను సత్కరించారు. మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ.జీవన్ రెడ్డి , కూర రఘోత్తమ రెడ్డి , అలుగుబెల్లి నర్సిరెడ్డి , మహమూద్ అలీ , సత్యవతి రాథోడ్ , శేరి సుభాష్ రెడ్డి , యెగ్గె మల్లేశం , మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీ తో పాటు మే 1 వ తేదీతో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ , మంత్రులు డి. శ్రీధర్ బాబు , దామోదర రాజనర్సింహ , పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి రావాలని మొక్కును తీర్చుకున్న రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్

**తుర్కయంజాల్ వెలుతురు మార్చి 27:**



ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత మన అందరి అభిమాన నాయకుడు మల్ రెడ్డి రంగన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో రంగన్నకు సమూచితం స్థానం దక్కాలని టిపిసిసి కార్యదర్శి, తుర్కయంజాల్ టౌన్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ గార్లతో కలిసి తుర్కయంజాల్ కట్ట మైసమ్మ దేవస్థానం వద్ద రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్ ఆధ్వర్యంలో 51 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మహిళలు మరియు యువకులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

- చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం
- దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
- ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ,మార్చి27( వెలుతురు):**



అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చొరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ-ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు.

## లీకేజీ గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతారా

- బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,మార్చి27( వెలుతురు):**



లీకేజీ కుంభకోణం నుంచి తప్పించుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తన అలవాటు- ప్రకారం అడ్డదారులు తొక్కుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..అని నిలదీశారు. లీకేజీ మాఫియాకు, కాంగ్రెస్ నాయకులకు ఉన్న సంబంధాలను ప్రజలకు చెప్పడం నేరమా..? అని అడిగారు. కెటిఆర్ దళితులను ఏమన్నారు.. ఎక్కడ ఎవరిని దూషించారని అట్రాసిటీ- కేసు పెట్టారు..? అని నిలదీశారు. ఆయనకు నిందితుల కులం తెలిసే అవకాశముందా..? అని అడిగారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఎస్సి, ఎస్టిలు లేరా.. వారికి జరిగిన అన్యాయంపై కెటిఆర్, క్రిషాంక్ మాట్లాడకూడదా..? అని ప్రశ్నించారు. 80 మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలు తీసిన రేవంత్ ప్రభుత్వంపైనా, ఎస్సి సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించినందుకు, యాదాద్రిలో ఉప ముఖ్యమంత్రిని అవమానించినందుకు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని గేట్లు- మూసి బంధించినందుకు, అసెంబ్లీ స్పీకర్‌ను దళితుడని అవమానించినందుకు సిఎం రేవంత్ రెడ్డి పైన కేసు నమోదు చేయాలని అన్నారు. చేవెళ్ల, ఇంద్రవెల్లిలో దళితులను మోసం చేసిన రాహుల్ గాంధీ, రేవంత్‌పై కేసు పెట్టాలని పేర్కొన్నారు. లగచర్లలో గిరిజన భూములను కబ్జా చేసిన తిరుపతి రెడ్డిపైనా, గ్రూప్ 1, 2లో వర్గీకరణ హామీ ఇచ్చి మోసం చేసిన రేవంత్‌పైనా అట్రాసిటీ- కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం కూడా చేతకాలేదని ఆరోపించారు. పోలీసులు, అధికారులు ఉండగా నిందితుడు పరీక్ష కేంద్రంలోకి ఎలా వెళ్లారని, జిరాక్స్ సెంటర్లు ఎలా తెరిచాయని అడిగారు. ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యే వరకు ఇంటలిజెన్స్ ఏం చేసింది..? అని నిలదీశారు.కెటిఆర్, క్రిశాంక్, దిలీప్ కొణతంపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## భూసంస్కరణలపై కీలక నిర్ణయం

- అసైన్‌మెంట్‌కమిటీల ఏర్పాటు

**అమరావతి,మార్చి27( వెలుతురు):**
భూ సంస్కరణల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అసైన్మెంట్ కమిటీలను ఏర్పాటు- చేసింది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. జిల్లా ఇంఛార్జ్ మంత్రి చైర్మన్ గా.. జిల్లా మంత్రి.. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే.. జాయింట్ కలెక్టర్.. ఆర్డీవో సభ్యులుగా కమిటీ ఏర్పాటు- చేసింది ప్రభుత్వం.. ఇక, ఈ అసైన్మెంట్ కమిటీల్లో ప్రత్యేక ఆహ్వానితుడుగా ఆ ప్రాంత ఎమ్మెల్సీ కూడా ఉండనున్నారు.. ప్రభుత్వ భూమిని గుర్తించడం.. పేదలకు భూమి ఇవ్వడం.. ఆయా జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం అసైన్మెంట్ కమిటీ-ల ఏర్పాటు- చేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. అసైన్మెంట్ కమిటీ-ల ఏర్పాటు-తో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది.. కాగా, గత ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి.. అవకతవకలు జరిగాయని టీ-డీపీ, జనసేన, బీజేపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. పలు సందర్భాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ అంశాలను ప్రస్తావించిన విషయం విదితమే..




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com